



వైసీపీ అసత్య ప్రచారం.. వారి దిగజారుడుతనానికి నిదర్శనం: ఎంపీ కలిశెట్టి

Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

ప్రచురణ : కర్నూలు, అనంతపురం    సంపుటి : 03    సంచిక : 313    పేజిలు : 08,    వెల రూ. 4 రూ/    బుధవారం 10- 06 - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad,

## ఇరాన్‌పై మరిన్ని దాడులు చేయవద్దు

- అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరి అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిక
- ట్రంప్ ఒత్తిడితో ఇరాన్‌పై భారీ దాడులను విరమించుకున్న నెతన్యాహు
- లెబనాన్, ఇరాన్ సరిహద్దుల్లో క్షిపణి దాడుల అనంతరం తాత్కాలిక విరామం
- ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌తో అణు ఒప్పందానికి విఘాతం



ఇరాన్‌పై నిరంతరం దాడులు చేస్తూ ఉద్రిక్తతలు పెంచితే అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జరిపిన ఫోన్ సంభాషణల్లో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## పీఓకేలో రక్తపాతం.. పాక్‌పై అంతర్జాతీయ చర్యలు తీసుకోవాలి: భారత్

- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో చెలరేగిన హింస.. 30 మంది మృతి
- చౌకగా పిండి, విద్యుత్ కోరుతూ ప్రజల ఆందోళనలు
- ఘటనను తీవ్రంగా ఖండించిన భారత్
- పాక్‌ను అంతర్జాతీయ సమాజం నిలదీయాలని పిలుపు
- ప్రజలపై పాక్ బలగాల ఊచకోత అని ఆరోపణలు





పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని రావల్‌కోట్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘర్షణల్లో పౌరులు మరణించడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. మిగతా 2లో

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చిలకలూరిపేటలో మాల్ కబ్జా



- రెండేళ్లుగా ఎన్నారై కుటుంబానికి వేధింపులు
- అప్పుల పేరుతో రెండేళ్లుగా వేధించి మూతపడేలా చేశాడు
- రూ. 90 లక్షలకు నాలుగేళ్లకు రూ. 7.50 కోట్లు కట్టాలట
- అయినా చెల్లించడానికి ముందుకొచ్చినా ఒప్పుకోవడం లేదు
- ఎలాగైనా మాల్ ని దక్కించుకోవడమే ఎమ్మెల్యే అజెండా

అవసరాల కోసం ఒక ఎన్నారై చేసిన అప్పులను ఆసరాగా చేసుకుని తన మనుషుల ద్వారా చిలకలూరిపేటలో ఉన్న మాల్‌ని కాజేయాలనే కుట్రకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెరదీశాడని వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీ పార్వతి ఆరోపించారు. మిగతా 2లో

## అందరి పోరాటంతోనే స్టీల్ ప్లాంట్‌ను

# కాపాడుకున్నాం

**'మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి'.. క్షతగాత్రుడి మాటలతో కదిలిపోయాను**

**విశాఖలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించిన లోకేష్**

**ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ**

- ప్రమాదంపై కమిటీ నివేదిక తర్వాత చర్యలని వెల్లడి
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, శాశ్వత ఉద్యోగం హామీ
- కేంద్ర మంత్రి కుమారస్వామి, రాష్ట్ర మంత్రి లోకేష్ పరామర్శ
- ప్రమాద కారణాలపై ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- ఉక్కు కర్మాగారాన్ని కాపాడాలంటూ ఆసుపత్రిలో క్షతగాత్రుడి విజ్ఞప్తి
- కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశం
- ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు మంత్రి లోకేశ్ భరోసా



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు, క్షతగాత్రులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. బాధితులను పరామర్శించిన అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసాను వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, కాంట్రాక్ట్ లేదా పర్మనెంట్ అనే తేడా లేకుండా మృతుల కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించిన వివరాలను లోకేష్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనంగా రూ.25 లక్షల మిగతా 2లో


## 12 ఏళ్ల ప్రధాని శ్రీ మోడీ నాయకత్వంలో నవ భారతం

ప్రధానిగా రికార్డు దేశ ప్రజల విశ్వాసానికి ప్రతీక
సమర్థ నాయకత్వంతో దేశ గతిని మార్చిన శ్రీ మోడీ
ప్రధాని మోడీ రికార్డు దేశానికి హితమన్న వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్
2014 లోక్ సభ ఎన్నికలకు ముందు కొన్నేళ్లుగా దేశంలో నెలకొన్న అస్తవ్యస్థ పరిస్థితుల వల్ల నైరాశ్యానికి గురై సమర్థవంతమైన నాయకుని కోసం ఉవ్విళ్లూరిన ప్రజలు శ్రీ నరేంద్ర మోడీని స్పష్టమైన మెజారిటీతో ప్రధానిగా ఎన్నుకున్నారని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గుర్తు చేశారు



ఎన్నికైన ప్రధాన మంత్రుల్లో అత్యధిక కాలం పదవిలో ఉన్న ప్రధానిగా శ్రీ నరేంద్ర మోడీ బుధవారంనాడు రికార్డు నెలకొల్పడం నవ భారత ఆవిష్కరణకు శుభ సూచకమని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. మే 26, 2014న ప్రధానిగా ప్రమాణం స్వీకారం చేసిన మోడీ రేపటికి (బుధవారం) ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకోనున్నారు. ఇప్పటి వరకు దేశ ప్రధానులుగా చేసిన 11 మందిలో మొదటి ప్రధాని స్వర్గీయ నెహ్రూ 4,398 రోజులు పదవిలో ఉన్నారు. గత పన్నెండేళ్లలో ప్రధాని శ్రీ మోడీ నాయకత్వంలో దేశంలో పలు మిగతా 2లో

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర విచారం
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- గాయపడిన వారికి రూ. 50 వేల ఆర్థిక సహాయం
- ప్రధాని జాతీయ సహాయ నిధి నుంచి పరిహారం చెల్లింపు మిగతా 2లో

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ

# కుట్రల వల్లే ప్రమాదాలు

**బాధితులు కోరుతున్న పరిహారం ఇవ్వాలి**

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం బాధాకరమన్న బొత్స
- మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్
- కార్మికుల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం: బొత్స



విశాఖ స్టీల్ ప్లాంట్ ఘోర ప్రమాదంలో గాయపడి కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిగతా 2లో

## వైసీపీ విష ప్రచారాలను రైతులు నమ్మొద్దు..

# దుష్ప్రచారం చేస్తే జైలుకే

**ప్రభుత్వం రైతుల పక్షానే నిలుస్తుంది.**

- తోతపూరి మామిడి రైతులను తప్పుదోవ పట్టిస్తూ వైసీపీ అనుబంధ సోషల్ మీడియా వర్గాలు, కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు చేస్తున్న విష ప్రచారాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- మామిడి కొనుగోళ్లు, పల్ప్ పరిశ్రమలకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికల్లో అసత్యాలు ప్రచారం చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.



తోతపూరి మామిడి రైతులను తప్పుదోవ పట్టిస్తూ వైసీపీ అనుబంధ సోషల్ మీడియా వర్గాలు, కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు చేస్తున్న విష ప్రచారాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మిగతా 2లో

## గోదావరి కాలుష్యంపై పవన్ స్పందన అభినందనీయం



- గోదావరి ప్రక్షాళనకు కేంద్రం ఏడాదికి రూ. 400 కోట్లు కేటాయించిందన్న వీర్రాజు
- పుష్కరాల నేపథ్యంలో 290 గ్రామాలను అభివృద్ధి చేయాల్సి ఉందని వ్యాఖ్య
- ఆంధ్ర పేపర్ మిల్లుకి నోటీసులు ఇవ్వాలని పవన్ ఆదేశించడంపై హర్షం

గోదావరి కాలుష్యంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించిన తీరు అభినందనీయమని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గోదావరిని కాలుష్యం నుంచి కాపాడేందుకు ఆంధ్రా పేపర్ మిల్, మిగతా 2లో

## బాధిత కుటుంబాలకు

# అండగా ఉంటాం

**విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద స్థలాన్ని పవన్ పరిశీలన**

**కిమ్స్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన డిప్యూటీ సీఎం**

- నిపుణుల కమిటీ ఇచ్చే ని నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు
- త్వరలో కార్మికుల సమస్యలపె సమావేశం నిర్వహిస్తానని వెల్లడి
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదం.. ఆర్థిక సాయం వివరాలు ప్రకటించిన పవన్ కల్యాణ్
- కళ్ల ముందే కలుషితమవుతుంటే ఇన్నాళ్లూ ఏం చేశారు?
- అధికారులను నిలదీసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- తీవ్రంగా కలుషితమైనట్టు ల్యాబ్ నివేదికలో వెల్లడి
- జిల్లా అధికారులతో పవన్ అత్యవసర సమీక్ష
- సాయం కోసం కేంద్రంతో మాట్లాడతానని వెల్లడి
- ఆంధ్రా పేపర్‌మిల్లుకు నోటీసుల జారీకి ఆదేశం
- నగరపాలక సంస్థ, పీసీబీ అధికారులకు కూడా..
- విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖకు చేరుకున్న ఆయన కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ప రా మ ర్శిం చా ర ు. బాధితులను స్వయంగా అడిగి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. అనంతరం స్టీల్ ప్లాంట్‌లోని ప్రమాద స్థలాన్ని పరిశీలించి యాజమాన్యం, ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం మిగతా 2లో

## నారా లోకేశ్ నియంతలా వ్యవహరిస్తున్నారు



- స్టీల్ ప్లాంట్ బాధిత కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలన్న అమర్‌నాథ్
- కార్మిక సంఘాలను బెదిరించే ధోరణిలో లోకేశ్ మాట్లాడారని విమర్శ
- ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ తనూజ రాణి డిమాండ్ మిగతా 2లో

Yuvatharam News
యువతరం న్యూస్
The Voice of youth
బుధవారం 10-06-2026

# రైతులకు యూరియా పంపిణీ చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్ప ఆరోపణ



పెద్దకడబూరు జూన్ 9 (యువతరం న్యూస్ ప్రతినిధి) : రైతులకు యూరియాను పంపిణీ చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అలాగే తూతూ మంత్రంగా పంపిణీ చేస్తోందని వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్ప మంగళవారం పెద్దకడబూరు మండలం హులికన్వి గ్రామంలో ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు సరిపడా యూరియాను అందించడంలో విఫలమయ్యారని, ఒక్క యూరియా బస్తా కోసం గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోందని ఆయన విమర్శించారు. రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యల్లప్ప అన్నారు. రైతులకు సక్రమంగా యూరియా పంపిణీ చేయకపోతే భారీ ఎత్తున ఆందోళన చేపడుతామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నేడు పెద్దకడబూరులో మండల సర్వసభ్య సమావేశం

ఉదయం 11 గంటలకు ప్రారంభం

ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు తప్పకుండా హాజరు కావాలి

గైర్హాజరయ్యే అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం

ఎంపీడీవో ప్రభావతి దేవి వెల్లడి



పెద్దకడబూరు జూన్ 9 (యువతరం న్యూస్ ప్రతినిధి) : పెద్దకడబూరు మండల సర్వసభ్య సమావేశం నేడు అనగా బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరుగనుంది. ఈ సమావేశానికి జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సొసైటీ ఛైర్మన్లు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో ప్రభావతి దేవి తెలిపారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరుకావాలని సూచించారు. సమావేశానికి గైర్హాజరయ్యే అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.


# కర్నూలులో "వెన్నుపోటుకు రెండేళ్లు" అంటూ వైఎస్ఆర్సీపీ నిరసన





కర్నూలు ప్రతినిధి జూన్ 09 యువతరం న్యూస్ : కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై నిరసన వ్యక్తం చేస్తూ కర్నూలులో వైఎస్ఆర్సీపీ నాయకులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బెలూన్లు ఎగరవేసి నిరసన తెలిపారు. అనంతరం ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్‌లో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులను కూటమి ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో మహిళలకు "ఆడబిడ్డ నిధి" కింద నెలకు రూ.1,500 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని ఆరోపించారు. నిరుద్యోగులకు భృతి, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మాట తప్పారని మండిపడ్డారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద కుటుంబాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులకు రైతు భరోసా అందక, పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి మొత్తం అమరావతి ప్రాంతానికే పరిమితం కావడంతో రాయలసీమ ప్రజలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారని విమర్శించారు. వైఎస్ఆర్సీపీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యా వ్యవస్థ దెబ్బతింటోందన్నారు. మహిళలకు ఇచ్చిన సంక్షేమ హామీలు అమలు కాక ప్రజలు నిరాశలో ఉన్నారని తెలిపారు. అలాగే గ్రామ స్థాయిలో ప్రజలకు సేవలు అందించిన వాలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ వాలంటీర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని వైఎస్ఆర్సీపీ నేతలు విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, మహిళా విభాగ ప్రతినిధులు, మాజీ వాలంటీర్లు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర వసతి గృహంలో చేరండి.





పాములపాడు జూన్ 9 యువతరం న్యూస్ :- పాములపాడు మండలంలోని మిట్ట కందల గ్రామం మూడవ తరగతి నుండి పదవ తరగతికి చెందిన చదువుకొనే విద్యార్థులు ప్రభుత్వ బాలుర వసతి గృహంలో చేరాలని వార్డెన్ అంకన్న డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు పిలుపునిచ్చారు మండల పరిధిలోని మిట్ట కందాల మద్దూరు గ్రామాలలో పర్యటించి విద్యార్థులను స్కూలు పిల్లలను వసతి గృహంలో చేరాలని వసతి గృహంలో కల్పించే వాటిని ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగోడు మండలం వేల్పనూరు ప్రభుత్వ బాలుర వసతి గృహం నందు మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశం పొందిన విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పించబడునని వసతి గృహమునందు విశాలమైన గదులు కలిగి విద్యార్థులకు సకల సదుపాయాలు ఉన్నాయన్నారు స్కూల్ నందు ఇవ్వబడిన ప్రాజెక్టు వర్కులు హోంవర్కు వ్యక్తిగత శ్రద్ధ వహించి విద్యార్థులకు చేయించబడునని వివరించారు ఉదయం ప్రార్థన యోగతో ప్రారంభమై సాయంత్రం ఆటలతో ముగించబడునని వారన్నారు. సెలవు దినములలో విద్యార్థులకు వారాంతం పరీక్షతో పాటు చిత్రలేఖనం వ్యాసరచన ఆటల పోటీలు నిర్వహించబడునని తెలిపారు ప్రభుత్వం వారిచే ఏర్పాటు చేయబడిన మెను ప్రకారం ఉదయం అల్పాహారంతో పాటు సన్న బియ్యంతో భోజన సదుపాయం కల్పించబడునని వివరించారు 3 తరగతి నుంచి 10 తరగతి వరకు చదువు కొనె విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు

# పెంచిన డీజిల్, పెట్రోల్ ,వంట గ్యాస్ ,నిత్యవసర సరుకుల ధరలు, తగ్గించాలి

నేడు జిల్లా వ్యాప్తంగా జరుగు రాస్తారోకో

కార్యక్రమాలను విజయవంతం చేద్దాం




పెద్దకడబూరు జూన్ 9 (యువతరం న్యూస్ ప్రతినిధి) : పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని రాష్ట్ర పిలుపు మేరకు మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలోనీ స్థానిక బస్టాండ్ ఆవరణంలో మంగళవారం వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తరోక నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ సిపిఎం మండల తిక్కన్న రైతు సంఘం నాయకులు పరమేష్, రాజు, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలు తక్షణమే తగ్గించాలని రాష్ట్ర సమితి పిలుపుమేరకు నేడు జిల్లావ్యాప్తంగా జరుగు రాస్తారోకో కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అంతర్జాతీయ పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం కారణంగా చమురు సంక్షోభం ఏర్పడిందని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని నరేంద్ర మోడీ ప్రభుత్వం వలన రూపాయి విలువ 95 పైసలకు పడిపోయిందని భారతదేశంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని లక్షల కోట్లు విదేశీ ఆర్థికతనం అప్పు తెచ్చి వడ్డీలు కట్టలేక అంబానీ ఆదానిలకు పెట్టుబడుదారులకు దేశాన్ని తాకట్టు పెట్టే పరిస్థితి ఏర్పడిందని అప్పులను తీర్చడానికి సామాన్య ప్రజలు పై భారాలు మోపడం సరికాదని అందుకే మన రాష్ట్రంలోని కేజీ దేశంలో నుంచి ఉత్పత్తి అవుతున్న వంట గ్యాసును 90% గుజరాత్ రాష్ట్రానికి తరలిస్తున్నారని ఈ గ్యాస్ మన రాష్ట్రానికి కేటాయిస్తే వంటగ్యాస్ ధర పెరిగే పరిస్థితి ఉండదని తక్షణమే పెంచిన ధరలు తగ్గించాలని సిపిఐ సిపిఎం వామపక్షాలు రాస్తారోక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఈరన్న రైతు సంఘం ఉపాధ్యక్షులు హనుమంతు లక్ష్మన్న నరసింహులు ఈరన్న రామంజి రైతు సంఘం దస్తగిరి హనుమంతు నాగప్ప ఈరన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై వేస్తున్న ధరల బారాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలోరాస్తారోకో



పాములపాడు జూన్ 9 యువతరం న్యూస్ :- పాములపాడు మండలం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్. డీజిల్. గ్యాస్ ఎరువులధరలు తగ్గించాలని ప్రజలపై వేస్తున్న పన్నుల బారాలు తగ్గించాలని సిపిఎం సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో పాములపాడు బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో ఎస్ బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి స్వామన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు ప్రజా సంఘాల నాయకులు నల్లమల్ల అబ్రహం మాట్లాడుతూ కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉండే కూటమి ప్రభుత్వం ప్రజల పైన భారాలు వేయడమే పనిగా పెట్టుకున్నాయని విమర్శించారు ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయిన వెంటనే గ్యాస్ ధరలు పెంచడం నాలుగు సార్లు పెట్రోలు డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని వేసి నడ్డి విరిచారని ఆవేదన వ్యక్తం చేశారు మన రాష్ట్రంలోని కృష్ణ గోదావరి బేసిన్ లో ఉత్పత్తి అవుతున్న చమురును గుజరాత్ మహారాష్ట్రలకు తరలించి అక్కడి నుండి దేశమంతటా అమ్ముకునేందుకు రిలయన్స్ లాంటి బడా కంపెనీలకు ఆస్తులు పెంచేందుకు కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉండే కూటమి ప్రభుత్వాలు ఉన్నాయని విమర్శించారు కేజీ బెసిన్ లో ఉత్పత్తి అవుతున్న గ్యాస్ ఆయిల్ లో 50 శాతం వాటా రాష్ట్రానికి రావాలని దీనిని సాధించడం ద్వారా పెట్రోలు డీజిల్ తక్కువ ధరకు ప్రజలకు అందించవచ్చు అని వారు అన్నారు అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ పైన వేస్తున్న పన్నును తగ్గించడం ద్వారా కూడా ప్రజలకు తక్కువ ధరకు పెట్రోల్ డీజిల్ అందించవచ్చని అన్నారు కేంద్రంలో ఉండే నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం కాకుండా కార్పొరేట్ బడా సంస్థల జేబులు నింపేందుకు వారికి ఊడిగం చేసినందుకే అని అలాగే అమెరికా ట్రంప్ మెప్పు పొందేందుకు చూస్తున్నారని విమర్శించారు ఓ పక్క వ్యవసాయానికి ఇచ్చే సబ్సిడీలను కేంద్ర ప్రభుత్వం కత్తిరిస్తూ ఎరువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు సూక్ష్మ పోషకాల ఎరువులపై 50 కిలోల బస్తాకు 300 నుంచి 600 రూపాయల వరకు పెంచిందనీ ఆరోపించారు మరోవైపు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదనీ వ్యవసాయ ఖర్చులు పెరిగి రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు లేదని విమర్శించారు పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని రైతులకు ఇచ్చే సబ్సిడీనీ పెంచాలని వారు డిమాండ్ చేశారు ప్రజలపై వేసిన పెట్రోలు డీజీలు గ్యాస్ ఎరువుల ధరలు తగ్గించకుంటే కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉండే కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు తగ్గించకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం గట్టిగా చెబుతారని వారు హెచ్చరించారు ప్రజలపై వేసిన పన్నుల బారాలకు వ్యతిరేకంగ ప్రజలు పోరాటాల కు సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ నాయకులు ఎస్ ఆర్ రమణ బాల యేసు జయరాజు పురుషోత్తం ఏసేపు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే ప్రక్రియ లో జాయింట్ ఎల్పిఎంలు లేకుండా చూడాలి





జిల్లాలో 45 లక్షల మొక్కల

పెంపకం లక్ష్యాన్ని సాధించాలి.

లిజలధార - జలహారతి

పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి.

జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ

కార్యక్రమంలో విస్తృతంగాద

పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి.

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

కర్నూలు ప్రతినిధి జూన్ 09 యువతరం న్యూస్ : ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే ప్రక్రియలో పొరపాట్లు లేకుండా నాణ్యతతో నిర్వహించాలని, జాయింట్ ఎల్పిఎంలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి రెవెన్యూ, ప్లాంటేషన్, హౌసింగ్, జలధార - జలహారతి, అక్షరాంధ్ర తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జాయింట్ ఎల్పిఎంలను ఒక గ్రామంలో 2 శాతం కన్నా ఎక్కువ ఉండకూడదన్నారు. జాయింట్ ఎల్పిఎంల వల్ల ప్రజలకు, అధికార యంత్రాంగానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందన్నారు..పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ, ఈ-కేవైసీ ప్రక్రియ, డ్రాఫ్ట్ మరియు తుది ఆర్ఓఆర్ (రికార్డు అఫ్ రైట్స్ ) తయారీ వంటి ప్రక్రియల్లో కనీసం 95 శాతం ఖచ్చితత్వం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు భూ యజమానులకు జాయింట్ ఎల్పిఎం వల్ల కలిగే ఇబ్బందులను వివరించి, ఫీల్డ్ స్థాయిలోనే వివాదాలను పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు. మ్యుటేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సవరణలు, లావాదేవీలు లేదా వారసత్వ బదిలీలకు సంబంధించిన మ్యుటేషన్లను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నోషనల్ ఖాతాలు, జీరో ఖాతాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకుండా చూసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. డీఎల్ఆర్ (డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ ) ప్రక్రియలో భూముల వర్గీకరణను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. సరైన పరిశీలన లేకుండా పట్టా భూములను ప్రభుత్వ భూములుగా, 22-ఏ భూములుగా లేదా డాటెడ్ ల్యాండ్లుగా నమోదు చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డుల నవీకరణలో ఖచ్చితత్వం, పారదర్శకత మరియు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి దశను జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియలో డేటా వెరిఫికేషన్‌ను అన్ని స్థాయిల్లో (వి ఎస్ ఓ , వి ఆర్ ఓ , తహసిల్దార్) ఖచ్చితంగా పూర్తి చేసి జాయింట్ కలెక్టర్ కు పంపాలని సూచించారు. ఎక్స్టెంట్, యాజమాన్యం, ప్రభుత్వ భూములు, పట్టా భూములు, ఇనాం భూముల వివరాలు సరిచూసి పంపాలన్నారు.. ఫేజ్-1 నుంచి ఫేజ్-5 వరకు ఉన్న రీ-సర్వే గ్రామాల్లో వివిధ లాగిన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పట్టాదార్ పాస్‌బుక్‌ల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో భూ యజమానులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా సర్వేలు, విచారణలు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. తహసీల్దార్లు, వీఆర్ఓలు తప్పనిసరిగా నోటీసులు జారీ చేసి, రెండు పక్షాలకు సమాచారం ఇచ్చిన తర్వాతే సర్వేలు, విచారణలు నిర్వహించాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో అదనపు డబ్బులు వసూలు చేయలేదని 90% మంది చెప్పారని, ఈ శాతం 100%కు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. నోటీసుల జారీ, విచారణల నిర్వహణలో నిర్లక్ష్యం కొనసాగితే తహసీల్దార్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.. డీమ్డ్ ఫారెస్ట్ భూముల వివరాలను వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసే ప్రక్రియలో మొత్తం 30,000 ఎకరాల్లో 27,476 ఎకరాలు నమోదు అయ్యాయని, మిగిలిన 2,422 ఎకరాల డేటా ఎంట్రీని 10 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. పీజీఆర్ఎస్, మీ సేవ ద్వారా అందిన 22-ఏ డీ నోటిఫికేషన్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం పీజీఆర్ఎస్‌లో 300కు పైగా, మీ సేవలో 348 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి సుమారు ఒకటిన్నర నెలల గడువు ఇచ్చిన నేపథ్యంలో ప్రతి వారం కనీసం 100 కేసులను పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అదే విధంగా అధిక సంఖ్యలో ప్రజలకు ప్రయోజనం చేకూర్చే రెవెన్యూ సంబంధిత అంశాలను గుర్తించి మూడు రోజులలోపు ప్రత్యేక ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. ప్రజలకు మేలు చేసే అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ప్లాంటేషన్ కు సంబంధించి జిల్లాలో భారీ స్థాయిలో మొక్కలను నాటే కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో సుమారు 45 లక్షల మొక్కలు నాటడం లక్ష్య సాధనలో భాగంగా ఇప్పటికే 25 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని, అందులో డ్వామా ద్వారా 10 లక్షలు, అటవీ శాఖ ద్వారా 15 లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంకా రెండు నెలల వ్యవధిలో అదనంగా 20 లక్షల మొక్కలను పెంచి సిద్ధం చేయాలని కలెక్టర్ జిల్లా అటవీ అధికారి (డిఎఫ్ఓ)ను ఆదేశించారు. పెంచిన చిన్న మొక్కలను విద్యాశాఖ ద్వారా విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డీఆర్డీఏ ఆధ్వర్యంలోని స్వయం సహాయక సంఘాల (ఎస్ఎచ్జి స్ ) సభ్యులకు కూడా ఒక్కొక్కరికి మొక్క అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాది మొక్కల నాటే కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించి జిల్లాలో పచ్చదనాన్ని పెంచాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పంచాయతీరాజ్, రోడ్లు--భవనాల శాఖ (ఆర్‌డబి ), ఆర్టీసీ తదితర శాఖలకు రహదారుల వెంట మరియు వారి ఆధీనంలోని సంస్థాగత ప్రాంగణాల్లో (ఇన్స్టిట్యూషనల్ క్యాంపసెస్ ) విస్తృతంగా మొక్కలు నాటాలన్నారు. వివిధ శాఖలు, సంస్థలకు అవసరమైన మొక్కల సంఖ్యపై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జలధార - జలహారతి కి సంబంధించి జలకళ పనుల అమలులో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల గణనీయమైన పురోగతి సాధించామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం జలకళ పనుల్లో 91 శాతం పనులు గ్రౌండింగ్ దశకు చేరుకున్నాయని, ఇది అన్ని శాఖల సమిష్టి కృషి ఫలితమని కలెక్టర్ అభినందించారు. మిగిలిన పనులు కూడా వారం రోజుల్లో గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రౌండింగ్ పూర్తయిన పనులను త్వరితగతిన పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మొత్తం 3,383 పనులు గ్రౌండింగ్ అయినప్పటికీ, ఇప్పటివరకు సుమారు 800 పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేసి, జలకళ పథకం కింద చేపట్టిన ప్రతి పనిని విజయవంతంగా ముగించాలన్నారు. అదే విధంగా నీటి వనరుల అభివృద్ధిలో భాగంగా వివిధ సంస్థల సహకారంతో యంత్రాలను వినియోగించి 27 చెరువులకు సంబంధించిన ఫీడర్ కాలువలను శుభ్రం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ చర్యల వల్ల ఆయా చెరువులకు నీటి ప్రవాహం మెరుగుపడి, వాటిని నింపే అవకాశాలు పెరిగాయన్నారు. జిల్లాలో 28 ట్యాంకుల్లో 16 క్యాస్కేడ్ ట్యాంకులకు సంబంధించిన 34 ఫీడర్ ఛానళ్లను శుభ్రపరిచి, మొత్తం 31 కిలోమీటర్ల మేర క్లియరెన్స్ పనులు పూర్తి చేశారన్నారు. అలాగే 1.81 లక్షల చదరపు మీటర్ల జంగిల్ క్లియరెన్స్, 60,656 క్యూబిక్ మీటర్ల డీ-సిల్టింగ్ పనులు చేపట్టారన్నారు. మొత్తం 1,412 గంటలపాటు యంత్రాలు పనిచేసి, 7,122 లీటర్ల ఇంధన వినియోగంతో సుమారు రూ.1.12 కోట్ల విలువైన పనులను ఉచితంగా చేశామన్నారు. హౌసింగ్ కు సంబంధించి ఇళ్ల నిర్మాణాలు పూర్తైన వాటికి ఐహెచ్ఎల్ఎస్ నిర్మాణాల్లో పురోగతి లేకపోవడం ఏంటని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. కోసిగి లాంటి మండలాలు బాగా పురోగతి సాధిస్తుంటే మిగిలిన మండలాలు పురోగతి ఎందుకు లేదని ప్రశ్నిస్తూ, వెంటనే పురోగతి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర కు సంబంధించి యోగాభ్యాసకుల రిజిస్ట్రేషన్ లక్ష్యాన్ని చేరుకునేందుకు మరింత కృషి చేయాలన్నారు. యోగా ట్రైనర్ల రిజిస్ట్రేషన్ కు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు అర్బన్, ఎమ్మిగనూరు అర్బన్, హోళగుంద రూరల్, ఆదోని అర్బన్ లో వెంటనే యోగా కాంపిటీషన్ కార్యక్రమాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వెన్యూ లను మ్యాపింగ్ చేసే ప్రక్రియ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అందరూ 1800 315 7008 టోల్-ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. జూన్ 14 (ఆదివారం) ఉదయం 6:15 నుంచి 7:35 వరకు భారత ప్రభుత్వం నిర్వహించే యోగా డెమోన్స్ట్రేషన్ కార్యక్రమంలో వర్చువల్ విధానంలో అందరూ పాల్గొనాలన్నారు. మండలంలో ఉన్న యోగా సంఘాలు, యోగా అసోసియేషన్లు మరియు యోగా ఆసక్తిగల వ్యక్తులు "యోగా సంఘం" పోర్టల్‌లో నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొనేలా అన్ని యోగా సంస్థలకు సమాచారం ఇవ్వాలన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు 16,191 లక్ష్యం ఉండగా ఇప్పటికే 16,000 మంది నమోదు అయ్యారన్నారు. ఇంకా 130 మంది వాలంటీర్ల నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అక్షరాస్యత కార్యక్రమంలో లెర్నర్స్ నమోదు లక్ష్యం 1.87 లక్షలు కాగా ఇప్పటివరకు 46 వేల మంది మాత్రమే నమోదు అయ్యారన్నారు. ఇంకా 1.40 లక్షల మంది నమోదు చేయాల్సి ఉందని, వచ్చే వారం రోజుల్లో ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిరక్షరాస్యత అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుని కూలీ పనులు, చిన్న వ్యాపారాలు చేసుకునే వారిని గుర్తించి నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండలంలోని పాఠశాలలు, హాస్టళ్ల పనితీరును పర్యవేక్షించడం ఎంపీడీఓలు బాధ్యతేనని కలెక్టర్ తెలిపారు. ఎంపీడీఓలు స్వయంగా క్రమం తప్పకుండా పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించి పరిస్థితులను పరిశీలించాలన్నారు. మండలంలో ఉన్న 10--12 పాఠశాలలు, హాస్టళ్లను వారానికి రెండు లేదా మూడు సందర్శనలు చేస్తే వాటి పనితీరుపై సమగ్ర అవగాహన పొందవచ్చన్నారు.. హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో తక్షణమే నీటి నమూనాల పరీక్షలు (వాటర్ శాంపిలింగ్ ) నిర్వహించాలన్నారు. అలాగే పిల్లలకు అవసరమైన టాయిలెట్లు, మంచాలు, ఫ్యాన్లు, లైట్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డిఎఫ్ఓ శ్యామల, హౌసింగ్ పిడి నరసింహ రెడ్డి, డ్వామా పిడి నరసింహ రెడ్డి, డి ఆర్ డి ఏ పిడి రమణ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ ప్రభాకర్ రెడ్డి, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నెల లోపు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలతో నెట్ జీరో హెల్తీ క్యాంపస్ లను ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**





కర్నూలు ప్రతినిధి జూన్ 09 యువతరం న్యూస్ : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనలో భాగంగా జిల్లాలో నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌ల ఏర్పాటు ఈ నెల లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల అమలుకు , నెట్ జీరో,హెల్తీ క్యాంపస్ సంబంధిత అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అల్ట్రా హెడెన్సిటీ మొక్కలు పెంచటానికి అనుకూలంగా ఉన్న 13 విద్యా సంస్థల్లో ఈనెల 19వ తారీకు లోపు మరియు ఈ నెలాఖరులోగా జిల్లాలోని మిగిలిన 37 విద్యాసంస్థలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, సంక్షేమ హాస్టళ్లు పర్యావరణ హిత కేంద్రాలుగా రూపుదిద్దుకోవడానికి అన్ని చర్యలు పూర్తి చేయటానికి వెంటనే తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నెట్ జీరో ఎనర్జీ లక్ష్యంతో నెడ్‌క్యాప్ ద్వారా సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటుకు చర్యలు జరుగుచున్నవని పేర్కొన్నారు.రక రకాల మొక్కలతో జీవ వైవిధ్యాన్ని పెంపొందించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో స్థలం అందుబాటులో ఉన్న మేరకు పనులు ప్రారంభించాలని,ట్రైబల్ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన విద్యాసంస్థల్లో వారి అవసరాలకు అనుగుణంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నెట్ జీరో కార్యక్రమాల్లో భాగంగా బయో వేస్ట్, లిక్విడ్ వేస్ట్, గ్రీన్ వాటర్ నిర్వహణలో భాగంగా సోక్ పిట్లు, రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లు,గ్రే వాటర్ పిట్ లు , కిచెన్ వేస్ట్ పిట్ లను నెల ఆఖరులోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ పనులను ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల ద్వారా రూరల్ లో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కర్నూలు, ఆదోని, యెమ్మిగనూరు ల లో మున్సిపల్ శాఖ ద్వారా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో " కన్హా హార్ట్ ఫుల్ నెస్ " సంస్థ మరియు రాష్ట్ర ప్రభుత్వం మధ్య నెట్ జీరో పర్యవేక్షణ కొరకు కుదిరిన ఒప్పంద పత్రాన్ని సంస్థ ప్రతినిధులు కళ్యాణ్ , వెంకటరెడ్డి , గంగాధర్ జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సమావేశానికి డ్వామా పీడీ నర్సింహారెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక , బీసీ వెల్ఫేర్ ప్రసూన , ట్రైబల్ వెల్ఫేర్ సురేష్ ,ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్ , కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ , సిపిఓ భారతి , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి , అడిషనల్ కమిషనర్ కృష్ణ , డిపిఓ భాస్కర్ , ఎస్ ఎస్ ఎ ఏపీసి లోకరాజు , నెట్ జీరో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కళ్యాణ్ సెంటర్ కోఆర్డినేటర్ లు రామచంద్ర మిషన్ వెంకట్ రెడ్డి , గంగాధర్ , సంబందించిన అధికారులు , ఏపీఆర్జేసీ కోఆర్డినేటర్, పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ పెట్టుబడి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**భారీ లాభాల ఆశ చూపే నకిలీ పెట్టుబడి పథకాలను నమ్మవద్దు... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్.**



కర్నూలు ప్రతినిధి జూన్ 9 యువతరం న్యూస్ : ఇటీవల కాలంలో ఆన్‌లైన్ పెట్టుబడి (ఇన్వెస్ట్మెంట్ ) మోసాలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంగళవారం తెలిపారు. సైబర్ నేరగాళ్లు తక్కువ కాలంలో భారీ లాభాలు వస్తాయని, ఐపిఓ లలో ప్రత్యేక అవకాశాలు ఉన్నాయని, క్రిప్టో ట్రేడింగ్ ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని నమ్మిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా వాట్సప్, టెలిగ్రామ్ ఫేస్బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా నకిలీ పెట్టుబడి గ్రూపులను ఏర్పాటు చేసి అమాయక ప్రజలను తమ వలలోకి దింపుతున్నారని హెచ్చరించారు. మొదట చిన్న మొత్తాలను పెట్టుబడిగా తీసుకుని కొంత లాభం వచ్చినట్లు చూపించి నమ్మకం కల్పించి, అనంతరం పెద్ద మొత్తాలను పెట్టుబడి పెట్టించేలా ప్రలోభాలకు గురిచేస్తారని తెలిపారు. డబ్బులు జమ చేసిన తర్వాత నేరగాళ్లు సంబంధాలు తెంచుకుని బాధితులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థ లేదా ప్లాట్‌ఫారమ్‌కు భారతీయ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ (సెబి) గుర్తింపు ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు పంపించే లింకులు, యాప్‌లు లేదా పెట్టుబడి ఆహ్వానాలను నమ్మి డబ్బులు పంపరాదన్నారు. అలాగే ఓటిపిలు, యూపీఐ పిన్ లు, బ్యాంక్ ఖాతా వివరాలు, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా, తెలియని యాప్‌లను మొబైల్ ఫోన్‌లలో ఇన్‌స్టాల్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, లేదా డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు .సైబరక్రైమ్ .గవర్నమెంట్ .ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని కర్నూలు ఎస్పీ తెలిపారు. త్వరగా ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అప్రమత్తతే సైబర్ నేరాల నివారణకు ప్రధాన ఆయుధమని కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.

# విశాఖ ఉక్కు దుర్ఘటన మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ.**




కర్నూలు ప్రతినిధి జూన్ 9 యువతరం న్యూస్ : విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన దుర్ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని గాయపడిన వారికి 50 లక్షలు మృతుల కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ లో దుర్ఘటన జరిగి పదిమంది వరకు ప్రాణాలు కోల్పోయారు . రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించకుండా కార్మికులకు ఎక్కడ కూడా రక్షణ దొరకని పరిస్థితి వచ్చిందనీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దీని మీద ఆలోచన చేయాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ ను జాతీయం చేయాలని మన రాష్ట్రానికి వెన్నముక లాంటిదని ఇలాంటివి స్టీల్ ప్లాంట్ లు, ఫ్యాక్టరీలు, పరిశ్రమలు స్థాపించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ప్రస్తుతం ఉన్న ఎన్డీఏ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదనీ కార్మికులకు సరైన సదుపాయాలు లేవు వాళ్లు పని చేసే చోట వాళ్లకే రావాల్సిన హక్కులు రావడం లేదు ఇన్సూరెన్స్ లు, హాస్పిటల్ బిల్స్ కానివ్వండి హెల్త్ పరంగా కానివ్వండి ప్రభుత్వాలు కార్మికులను పట్టించుకోవడం లేదు. దీని మీద ఒక ఆలోచన చేయమని ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి 50 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అండగా ఉండాలని అదే స్టీల్ ప్లాంట్లో ఏదైనా ఉద్యోగం ఇవ్వాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నామని క్రాంతి నాయుడు బోయ తెలియజేశారు. అనంతరం ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న గారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మంత్రి నారా లోకేష్ కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కోరుచున్నామని గాయపడిన వారికి 50 లక్షలు, చనిపోయిన వారి కుటుంబాలకు 1 కోటి రూపాయలు వరకు ప్రభుత్వం సహాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వాలు ఇటువంటి బ్లాస్టింగ్ జరిగినపుడు కార్మికులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాయని కూటమి ప్రభుత్వం కూడా అదేవిధంగా ఇవ్వాలని ఐఎన్టియుసి కార్మిక సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామని బతకన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, ప్రధాన కార్యదర్శి సురేష్, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజుద్దీన్, వార్డు ఇన్చార్జి హుస్సేన్ ఐఎన్టీయూసీ నాయకులు పాల్ మొదలగువారు పాల్గొన్నారు.


# ఎన్హెచ్ 340 సి రహదారి విస్తరణ పనులను ఆగస్టు నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టండి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**






కర్నూలు ప్రతినిధి జూన్ 09 యువతరం న్యూస్ : ఎన్హెచ్ 340 సి రహదారి విస్తరణ పనులను ఆగస్టు నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్హెచ్ 340 సి లో భాగంగా నంద్యాల చెక్ పోస్ట్ నుండి నందికొట్కూరు రోడ్డు వరకు చేపడుతున్న పనుల పురోగతి పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల చెక్ పోస్ట్ నుండి నందికొట్కూరు రోడ్డు వరకు చేపడుతున్న మొత్తం 9 కిలోమీటర్ల రహదారి విస్తరణ ప్రాజెక్టులో ఇప్పటివరకు సుమారు 7.5 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయని, మిగిలిన 1.5 కిలోమీటర్లలో జరుగుతున్న పనులలో పురోగతి తీసుకొని రావాలన్నారు. మిగిలిన 1.5 కిలోమీటర్ల భాగంలో సుమారు కిలోమీటర్ మేర పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్ కు వివరించారు. మిగిలిన 500 మీటర్ల విభాగంలో కూడా కేవలం 300 మీటర్ల మేర మాత్రమే సమస్యాత్మక ప్రాంతం ఉందని, ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఆలయ ప్రాంతం వద్ద ఆలయం కారణంగా పనులలో కొంత ఆలస్యం జరుగుతోందని అధికారులు కలెక్టర్ దృష్టికీ తీసుకొని రాగా, స్థానిక ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, పరస్పర అవగాహనతో సమస్యను పరిష్కరించి ప్రాజెక్టును పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పూర్తికావడంతో ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ వసతులు అందుబాటులోకి రానున్నాయన్నారు. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, నేషనల్ హైవే, కర్నూలు ఈఈ విజయభాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యాధికారిగా చందన్,కుమార్

అమడగూరు జూన్ 9 ( యువతరం న్యూస్ ) : అమడగూరు మండలం స్థానిక ప్రభుత్వ వైద్యాధికారిగా చందన్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు ఇతను వైయస్సార్ జిల్లా రాయచోటి వైద్యాధికారిగా పనిచేస్తూ బదిలీపైఅమడగూరు వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా వైద్యాధికారి,మాట్లాడుతూ వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉదయం 11 గంటల లోపల పనులు ముగించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకోవాలని అలాగే వై ఆర్ ఎస్ ప్యాకెట్లు తీసుకుంటే వడదెబ్బ నుండి ఉపశమనం పొందవచ్చునున్నారు మండలంలోని ప్రజలకు వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# 16 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్ గుప్తా



కర్నూలు ప్రతినిధి జూన్ 9 యువతరం న్యూస్ : పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి చెందిన 16 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు ఆయన పంపిణీ చేశారు. రామక్రిష్ణా రెడ్డి రూ.100358, మధురమణి రూ.441654, స్వప్న రూ.25541, మౌనిక రూ.51367, మాధవ క్రిష్ణ రూ.40184, పద్మశ్రీ రూ.37584, మనోహర్ రూ.52800, శ్రీనివాసరావు రూ.35000, మహమ్మద్ షబాజ్ ఖాన్ రూ.36800, మలాన్ బీ రూ.40384, చాకలి చంద్రశేఖర్ రూ.51200, సుధీర్ కుమార్ రూ.30000, ఉదయ్ కుమార్ రూ.67482, షేక్ బద్రున్నీసా రూ.41048, విజయ భాస్కర రాజు రూ.36733, బచ్చల ఉమా (బచ్చల సునీల్ కుమార్ రెడ్డి)రూ.752801ల చెక్కులు అందించారు. ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా ఉంటున్నట్లు టీజీ భరత్ గుప్తా తెలిపారు. సహాయం పొందిన వారు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ మేలు చేసేవిధంగా పనిచేస్తుందన్నారు. ఇప్పటి వరకు మొత్తం 188 మందికి రూ.1,85,29,563లు అందించామన్నారు. ఈ సందర్భంగా చెక్కులు తీసుకున్న వారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి టీజీ భరత్ గుప్తాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గర్భిణీలకు బాలింతలకు భోజన సౌకర్యం ఏర్పాటుచేసినఅరుణ జ్యోతి!





అమడగూరు జూన్ 9 ( యువతరం న్యూస్) : ఆమడగురు, మండలంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు , బాలింతలకు శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి మంగళవారం గర్భిణీ స్త్రీలకు , బాలింతలకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి నెల 9వ తేదీ బాలింతలు గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షలు కోసం ఆసుపత్రికి వచ్చి సరైన వసతులు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వారిని దృష్టిలో పెట్టుకొని శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు భోజనంతోపాటు పౌష్టికాహారమైన కోడిగుడ్డు, అరటిపండు, పాలు , బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరుణ్ జ్యోతి మాట్లాడుతూ ప్రతినెల తొమ్మిదో తేదీన బాలింతలు గర్భిణీ స్త్రీలు కు ఉచితంగా భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. గత రెండు నెలలుగా ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు మాట్లాడుతూ మాకు మంచి రుచికరమైన భోజనం , పౌష్టికాహారం అందించిన శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వహకురాలు అరుణ జ్యోతి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి చందన్ కుమార్, వైద్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు ,బాలింతలు , తదితరులు పాల్గొన్నారు

# 365 రోజులు భూమిని పచ్చగా కప్పి ఉంచడం( పి ఎన్ డి ఎస్ ) విధానం..







బుక్కరాయసముద్రం జూన్ 09 యువతరం న్యూస్ :- బుక్కరాయసముద్రం మండలం జంతులూరు సీటీ డఐఓ లక్ష్మణ నాయక్ డీపీఎం ఆదేశాల మేరకు మరియు ఎస్ పి ఎం డాక్టర్ నవీన్ సలహాలతో బుక్కరాయసముద్రం మండలం జంతులూరు యూనిట్,గ్రామంలో 5 ప్రధాన పంటలు కంది,ఆముదము, గోరుచిక్కుడు, అనుములు, అలసంద, సజ్జ,మరియు జీవవైవిధ్య పంటలు 24 రకాల విత్తనాల తో బీజామృతంతో విత్తన శుద్ధి చేసి ఘనజీవామృతం దిక్కులో వేసి 5 ఎకరాలలో పిఎండిఎస్ షోయింగ్ చేయడం వలన భూమి సారవంతం సూక్ష్మజీవులు వృద్ధి చెందడం అధిక వర్షం వచ్చిన నేల కోతకు గురి కాకుండా భూమిలో నీరు ఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎం టి చిరంజీవి, చంద్రశేఖర్, రాజీవ్ గాంధీ,పెద్దిరాజు,పెద్దన్న,ప్రదీప్, నాగార్జున,నాగభూషణ, రామలక్ష్మి,మరియు రైతు నాగేంద్ర పాల్గొనడం జరిగినది.

# నాణ్యతగా రీసర్వే చేపట్టాలి....

**జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్...**





బుక్కరాయసముద్రం జూన్ 09 యువతరం న్యూస్ :- బుక్కరాయసముద్రం మండలంలోని సిద్ధరాంపురంలో రీసర్వే కింద డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ డేటా ఎంట్రీని, బికేఎస్ మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ ఫర్టిలైజర్స్ షాపును తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్. నాణ్యతగా రీసర్వే చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బుక్కరాయసముద్రం మండలంలోని సిద్ధరాంపురం గ్రామంలో రీసర్వే కింద డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ (డిఎల్ఆర్) డేటా ఎంట్రీని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి తప్పులు లేకుండా నాణ్యతగా రీసర్వే కింద డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ డేటా ఎంట్రీని చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, ఆర్ఐ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి - వామపక్షాల డిమాండ్

### వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో



కోడుమూరు పట్టణంలోని బస్టాండు నందు సిపిఐ సిపిఎం నాయకులు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రాజు , సిపిఐ పట్టణ కార్యదర్శి శేషు కుమారు సిపిఎం నాయకులు రాజు గఫూర్ మియా లు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు తక్షణమే తగ్గించాలని పెరిగిన డీజిలు పెట్రోల్ వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు వలన సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అంతర్జాతీయ పచ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం కారణంగా చమురు సంక్షోభం ఏర్పడిందని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని నరేంద్ర మోడీ ప్రభుత్వం వలన రూపాయి విలువ 95 పైసలకు పడిపోయిందని భారతదేశంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని లక్షల కోట్లు విదేశీ ఆర్థిక ధనం అప్పు తెచ్చి వడ్డీలు కట్టలేక అంబానీ ఆదానిలకు పెట్టుబడుదారులకు దేశాన్ని తాకట్టు పెట్టే పరిస్థితి ఏర్పడిందని ఈ అప్పులను తీర్చడానికి సామాన్య ప్రజలు పై భారాలు మోపడం సరికాదని అందుకే మన రాష్ట్రంలోని కేజీ బేసిన్ నుంచి ఉత్పత్తి అవుతున్న వంట గ్యాసును 90% గుజరాత్ రాష్ట్రానికి తరలిస్తున్నారని ఈ గ్యాస్ మన రాష్ట్రానికి కేటాయిస్తే వంటగ్యాస్ ధర పెరిగే పరిస్థితి ఉండదని తక్షణమే పెంచిన ధరలు తగ్గించాలని లేనిపక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి శేషు కుమారు ,రైతు సంఘం మరియు కార్మిక సంఘం మండల కార్యదర్శి కుళాయిల రాముడు నాగరాజు. మద్ది సిపిఎం నాయకులు లక్ష్మన్న, వీరన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి ,చేనేత కార్మికుల సంఘం నాయకులు బాబురావు ,సిపిఐ సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి....

### సిపిఐ నాయకులు పెద్ద సంఖ్యలో ధర్నా కార్యక్రమం...

### సిపిఐ సింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి...



బుక్కరాయసముద్రం జూన్ 09 యువతరం న్యూస్ :- బుక్కరాయసముద్రం మండల కేంద్రం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి బండి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.నారాయణ స్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా టి నారాయణస్వామి మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పేద మధ్య తరగతి సామాన్య ప్రజలు అల్లాడే విధంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.12 సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ సామాన్య ప్రజలకు చేసింది శూన్యమని పేర్కొన్నారు ఒక్క నెల రోజుల వ్యవధిలోనే నాలుగుసార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతోందని తెలిపారు. రెండు మార్లు గ్యాస్ ధరలు పెంచారని దుయ్యబట్టారు.వాణిజ్య గ్యాస్ సిలిండర్ మీద దాదాపు 1000 రూపాయలు పెంచారని ఆందోళన వ్యక్తం చేశారు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో పెట్రోల్ లీటర్ ధర 65 రూపాయల నుండి 117 రూపాయలకు పెంచారని డీజిల్ లీటర్ ధర 56 రూపాయల నుండి 106 రూపాయలకు పెంచారని వంట గ్యాస్ సిలిండర్ 450 రూపాయల నుండి 982 పైబడి పెంచారని రెండు రోజుల క్రితం వంట గ్యాస్ సిలిండర్ ధర 29 రూపాయలకు పైగా పెంచారని మండిపడ్డారు. ఈ మధ్యకాలంలో పెంచిన పెంచుతున్న పెట్రోల్ డీజిల్ గ్యాస్ సిలిండర్ ధరలు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు సామాన్య ప్రజలు ధరలతో బెంబేలెత్తిపోతున్నారు ఆవేదన వ్యక్తం చేశారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలతో ప్రమేయం లేదని అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడం వలన పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని పేర్కొనడం హాస్యాస్పదమని మండిపడ్డారు.అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం సంక్షోభం వలన పెరుగుతున్నాయని చెప్పి తప్పించుకునే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నారని మండిపడ్డారు. వ్యక్తిగత వాహనాలు వాడకం తగ్గించాలని ప్రజా రవాణా ఉపయోగించాలని సందేశాలు ఇస్తున్నారని ఆరోపించారు.. ఎన్డీఏ మోడీ ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పేదరికం నిరుద్యోగం పెరిగిపోయాయని దేశంలో విద్యార్థులు నిరుద్యోగులు కాక్రోస్ జనతా పార్టీ సీజేపీ పేరుతో సోషల్ మీడియా వేదికగా తమ నిరసన వ్యక్తం చేస్తున్నారని దాన్ని కూడా సోమరిపోతులు పని లేని వాళ్ళు అని ఆన్లైన్ ఆందోళన అని కొట్టిపారేశారు ఢిల్లీ జంతర్మంతర్ దగ్గర వేలాదిగా తరలివచ్చి ఆందోళన చేస్తుంటే బిజెపి కి సంబంధించిన మీడియా అక్కడ జనాలు లేరు అని తనకు అనుకూలంగా ఉన్నటువంటి వారితో ప్రచారం చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు విద్యార్థులు నిరుద్యోగులు ప్రజలు బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన తిరగబడుతున్నారని త్వరలో తమ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపుతారని తెలిపారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ బుక్కరాయసముద్రం మండల సహాయ కార్యదర్శి రామంజి ఆనంద్ నాయకులు సుంకనా చిన్న తిరుపతయ్య శ్రీనివాసులు భాస్కర్ వలి వి.శ్రీనివాసులు రాము తదితరులు పాల్గొన్నారు.

# గుండ్రేవుల ప్రాజెక్ట్ సాధనకై కోడుమూరులో జల సమర దీక్ష

### ఈనెల 11న కోడుమూరు పాత బస్టాండ్ లో దీక్ష చేయనున్న శ్రీ హర్ష



కోడుమూరు జూన్ 9 యువతరం న్యూస్ : కర్నూలు జిల్లాకు త్రాగునీరు మరియు సాగునీరు అందించే గుండ్రేవుల ప్రాజెక్టు సాధించడానికి ఏర్పడిన కర్నూలు ప్రగతి సమితి ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ హర్ష గారి ఆధ్వర్యంలో కోడుమూరు పట్టణంలో ఈనెల 11న పాత బస్టాండ్ ప్రాంతంలో ఒకరోజు జల సమర దీక్ష తలపెట్టారు. జలసమర దీక్ష కొరకు అన్ని అన్ని రాజకీయ పార్టీల నాయకుల మద్దతు కోరి ఆహ్వానించినట్లు శ్రీ హర్ష కోడుమూరు పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు. మన కర్నూలు జిల్లాకు కరువు దూరం కావాలన్నా , రైతులు సుభిక్షంగా పంటలు పండించుకోవాలన్నా , కర్నూలు జిల్లాకు త్రాగునీటి సమస్య భవిష్యత్తులో లేకుండా ఉండాలన్న కచ్చితంగా గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించుకోవలసిన బాధ్యత జిల్లా ప్రజలుగా మరియు ప్రజా ప్రతినిధులుగా అందరి పైన బాధ్యత ఉందని , కాబట్టి ప్రాజెక్టు సాధనకై మనమంతా ఐక్యంగా ఉండి పోరాడి సాధించేందుకు తలపెట్టిన దీక్షలో పెద్ద ఎత్తున ప్రజలు , రైతన్నలు పాల్గొనాలని ఈ సందర్భంగా శ్రీహర్ష మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాజు, గఫూర్మియా, వీరన్న , లక్ష్మన్న , ఎర్ర మద్దిలేటి, పలువురు ప్రజా సంఘాల నాయకులు , వ్యవసాయ కార్మిక సంఘం నేతలు, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ విగ్రహం తొలగించిన వారిపై చర్యలు తీసుకోండి

### కోడుమూరు ఎస్సైకి ఫిర్యాదు చేసిన వైసీపీ నేతలు



కోడుమూరు జూన్ 9 యువతరం న్యూస్ : వైఎస్ఆర్ విగ్రహం తొలగించడం చాలా దారుణమని వైసిపి నేతలు మండిపడ్డారు.కోడుమూరు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని తొలగించిన ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోడుమూరు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఇన్చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కోడుమూరు పోలీస్ స్టేషన్ను సందర్శించి ఎస్సై డి. వై స్వామి కు ఫిర్యాదు అందజేశారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైయస్ఆర్ విగ్రహాన్ని తొలగించడం బాధాకరమని, ఈ ఘటన వెనుక ఉన్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ, ప్రజా నాయకుల విగ్రహాల పట్ల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇలాంటి ఘటనలు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. విగ్రహం తొలగింపుపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. మహానేత వైయస్ఆర్ సేవలను ప్రజలు ఎప్పటికీ మరవలేరని, ఆయన పేరును చెరిపివేయాలనే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని అన్నారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా వైస్ ఎంపీపీ నెహెమియా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఎదురూరు వెంకటేష్, కోడుమూరు మండలం రైతు విభాగం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కర్నూలు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు , బూత్ కమిటీ జిల్లా నాయకులు రమేష్, కైలాస్, రామరాజు, రాజగోపాల్, రాముడు వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘటనపై తమ నిరసనను వ్యక్తం చేశారు.

# ప్రజలపై వేస్తున్న ధరల భారాలను తగ్గించాలి

### సిపిఎం మండల కార్యదర్శి ఎన్ సాములు

### సిపిఐ మండల కార్యదర్శి కేతన వెంకట శివుడు




కొత్తపల్లి జూన్ 9 యువతరం న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డిజిల్, గ్యాస్ ఎరువుల ధరలు తగ్గించాలని ప్రజలపై వేస్తున్న పన్నుల భారలు తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్. స్వాములు, సిపిఐ మండల కార్యదర్శి కేతం వెంకటశివుడు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వారు మంగళవారం సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో మండల కేంద్రం కొత్తపల్లి బస్టాండ్ ఆవరణంలో రాస్తా రోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పైన భారలు వేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఐదు రాష్టాల ఎన్నికలు అయిపోయాక వెంటనే గ్యాస్ ధరలు పెంచడం నాలుగు సార్లు పెట్రోల్, డిజిల్ ధరలు పెంచారన్నారు. కేంద్రం లో ఉండే నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం కాకుండా కార్పొరేట్ సంస్థల జేబులు నింపేందుకు అమెరికా ట్రంప్ మెప్పు మెప్పు పొందెందుకు చూస్తున్నారని విమర్శించారు. వ్యవసాయానికి ఇచ్చే సబ్సిడీ లను తగ్గిస్తు ఎరువులను 50 కిలోల బస్తా కు 300 నుంచి 600 పెంచి మరో వైపు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వక వ్యవసాయ ఖర్చులు పెరిగి అప్పులు పెరిగి ఆత్మహత్య లు చేసుకుంటున్నారని అన్నారు. పెంచిన ఎరువులు, గ్యాస్, డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని లేని పక్షం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల నాయకులు దినేష్ సిపిఎం సిపిఐ ప్రజాసంఘాలునాయకులు పాల్గొన్నారు.

# కిశోరి వికాసం బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది

### ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ



కొత్తపల్లి జూన్ 9 యువతరం న్యూస్ : కిశోరి వికాసం-2 కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ అన్నారు. ఆమె మంగళవారం మండల కేంద్రం కొత్తపల్లిలో వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమాలు, కిషోర్ వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికల తల్లులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా.చేయూతనివ్వనున్నట్టు వివరించారు.బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం కోసం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు కృచేయాలన్నారు. పిల్లలను బడి మానకుండా బాల బాలికలను అందరినీ చదివిస్తావని తల్లులతో కిశోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు సురక్షితం: డాక్టర్ పుష్పలత..!!



పెద్దవడుగూరు జూన్ 09 :క్రైమ్ యువతరం న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకోవడం వల్ల తల్లీ, బిడ్డల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని వైద్యాధికారిణి డాక్టర్ పుష్పలత అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులతో ఆమె ఒక ప్రత్యేక అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ.. గర్భిణులు కాన్పుల కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. శిశువు జన్మించిన గంటలోపే తల్లి ముర్రుపాలు పట్టించడం ఎంతో ప్రాముఖ్యమని, ఇది బిడ్డకు రోగనిరోధక శక్తిని ఇస్తుందని ఆమె వివరించారు. అలాగే, నవజాత శిశువులకు భవిష్యత్తులో ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉండేందుకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని గర్భిణులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, పెద్ద సంఖ్యలో గర్భిణులు పాల్గొన్నారు.

# పెద్దవడుగురులో మట్కా స్థావరంపై పోలీసుల దాడి

### నలుగురి అరెస్ట్, రూ. 34 వేల నగదు స్వాధీనం..!!



పెద్దవడుగురు, జూన్ 09:క్రైమ్ యువతరం న్యూస్ : మండల పరిధిలోని విరుపాపురం గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న మట్కా స్థావరంపై పెద్దవడుగురు పోలీసులు మెరుపు దాడి చేశారు. నమ్మదగిన సమాచారంతో ఎస్ఐ తన సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ దాడిలో మట్కా నిర్వాహకుడితో పాటు ఆటగాళ్లను అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం... విరుపాపురం గ్రామంలో మట్కా పట్టీలు రాస్తున్న తపిల్ల మధుతో పాటు, మట్కా ఆడుతున్న ఆవులంపల్లి అల్లాబకష్, మెడిమాకులపల్లి పెద్ద మాసూద్, గుత్తి అనంతపురం సుంకన్నలను పోలీసులు రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ. 34,000/- నగదుతో పాటు 4 మట్కా చీటీలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మండలంలోని గ్రామాలలో ఎక్కడైనా మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ప్రజలు వెంటనే 9440796826 నెంబరుకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

# కార్యకర్తలకు అండగా పార్టీ అధిష్టానం



రేపల్లె, జూన్ 09, యువతరం న్యూస్: కార్యకర్తలకు అండగా పార్టీ అధిష్టానం నిలుస్తున్నారని రాష్ట్రమంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు టిడిపి సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ పేర్కొన్నారు. కనగాల గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు పీటా గోపాళం ఇటీవల రోడ్ ప్రమాదం వల్ల మరణించగా తెలుగుదేశం పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా రూ.5 లక్షలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు ఇన్సూరెన్స్ మంజూరు పత్రాలు బాధితుని భార్య విజయకు శివ ప్రసాద్ అన్న చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాతా ఏడుకొండలు,క్లస్టర్ ఇన్చార్జ్ ఉయ్యూరు శివకృష్ణ,గ్రామ పార్టీ అధ్యక్షుడు రాము, పార్టీ కార్యాలయ కార్యదర్శి జి.వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# ఇంద్రిక్ పర్వతం నీ పర్యటక ప్రాంతంగా చేయకూడదని వ్యతిరేకిస్తున్న కిముడుపల్లి పంచాయితీ గ్రామస్తులు మరియు ఎంపీటీసీ



జి మాడుగుల జూన్ 9 యువతరం న్యూస్ : పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయితీ పులిగుంది గ్రామం ఆనుకొని ఉన్న ప్రాంతం ఇంద్రిక్ పర్వతం గత వారంలో జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం పెట్టడం జరిగింది ఆదివాసి ప్రాంతమైన ఎత్తైన కొండ మన ఇంద్రిక్ పర్వతంను పర్యటక ప్రాంతంగా చేయాలను ఉద్దేశముతో ఉన్నారు. ఆదివాసి గిరిజన గ్రామాలు అంగన్వాడి స్కూల్స్ లేక సరైన రహదారి లేక వైద్య సహకార మందక్క ఎన్నో రకాలుగా అభివృద్ధి లేక బాధపడుతున్నారు ముందు ఇలాంటి గ్రామాలకు అభివృద్ధి చేయటం మానేసి ఈ కూటమి ప్రభుత్వం మాత్రం పర్యటక ప్రాంతాల చుట్టుపరుగులు తీస్తుంది. ఎన్డీఏ కూటం ప్రభుత్వం యోగా పేరు చెప్పుకొని స్వచ్ఛమైన కొండని పర్యటకం ప్రాంతం చేస్తామని గౌరవ జిల్లా కలెక్టర్ మేడం గారు చెప్పడం జరిగింది సరే అభివృద్ధి అంటే మాకు ఇష్టమే గాని గ్రామానికి మంచినీరు సిసి రోడ్లు డ్రైనేజీలు బీటీ రోడ్లు మాకు అభివృద్ధి చేస్తే బాగుంటుందని మేము విన్నవించుకుంటున్నాం గాని ఇంద్రిక్ పర్వతాన్ని అభివృద్ధి చేస్తాం పర్యటక ప్రాంతం చేస్తామంటే పులి గొంది గ్రామస్తులందరూ అడవిని నమ్ముకుని బ్రతుకుతున్నారు ఆ కొండ నుంచి జారి వస్తున్న మీరే ఐదారు పంచాయతీలకు ఆధారం ఆటవి ప్రాంతంలో నివసించే జీవులకు కూడా ఆ జలాలు ఎంతో అవసరం కనుక గిరిజన ప్రజలు గా దీన్ని అందరం కూడా ఇంద్రిక్ పర్వతాన్ని వ్యతిరేకిస్తున్నాం గాలి నీరు భూమి నమ్ముకున్న మేము ఆదివాసులం ఎట్టి పరిస్థితుల్లో మేము పర్యటక ప్రాంతం చేయకూడదని గ్రామస్తులు మరియు పంచాయతీ ప్రజలు మరియు అందరు కూడా దానికి వ్యతిరేకిస్తున్నాం

# ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

### యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్



ప్యాపిలీ టౌన్ జూన్ 09 యువతరం న్యూస్:ఉద్యోగులుగా బాధ్యతలు నిర్వహిస్తూ ఇప్పటికే 30 సంవత్సరాలు,20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు ఒక వైపు సంసార భారం మోస్తూ,మరో వైపు విధులను నిర్వర్తిస్తూ ప్రతిరోజూ రకరకాల యాప్ లతో గూగుల్ షీట్ లతో యోగాంధ్ర ఫీట్ లతో,స్పెషల్ డ్రైవ్ అంటూ,మెగా పీటీమ్ అని సతమవుతూ ఉంటే ఉపాధ్యాయులుగా కొనసాగాలంటే టెట్ తప్పని సరి అని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం ఏంటో అర్థం కావడం లేదని.మరి అదే సుప్రీం కోర్టు పెన్షన్ బిక్ష కాదు హక్కు అని చెప్పిందని మరి ఆ తీర్పును అమలు చేయనప్పుడు ఈ తీర్పును ఎందుకు బలవంతంగా మాపై రుద్దుతున్నారు .మా దగ్గర చదువుకున్న ఎంతో మంది ఈరోజు లాయర్లుగా, జడ్జీలు గా,డాక్టర్లుగా ,డీఎస్పీ లుగా,కలెక్టర్లు గా కొనసాగుతున్నారని...మరి వీరందరికీ మేము టెట్ రాయకమునుపే ఉద్యోగాలు వచ్చాయని అవన్నీ కూడా అర్హతలేనివా అని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు.ఉపాధ్యాయ లోకం తీవ్ర ఆందోళనలో ఉన్న విషయాన్ని గ్రహించి రాష్ట్ర ప్రభుత్వం ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర సంఘం కూడా ఈ విషయాన్ని పునరాలోచన చేసి ప్రత్యేక టెట్ కాకుండా ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు కొరకు పోరాటం చేయాలని అన్నారు.

# రాజ్యసభ అభ్యర్థులను సత్కరించిన ఎమ్మెల్యే బండారు



అమలాపురం ప్రతినిధి జూన్ 09 యువతరం న్యూస్: సోమవారం జరిగిన రాజ్యసభ నామినేషన్ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా టీడీపీ రాజ్యసభ అభ్యర్థులు సానా సతీష్ భాష్యం రామకృష్ణ చింతకాయల విజయ్ల ను శాలువాతో సత్కరించి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటం ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొని తన మద్దతు ప్రకటించారు.

## విశాఖ ఉక్కు కర్మాగార ప్రమాద బాధిత కుటుంబాలకు

# ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి నారా లోకేష్







ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 9 యువతరం న్యూస్ : విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు..కేజిహెచ్ మార్చురీ వద్ద మృతుల కుటుంబాలను, వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతోన్న బాధితులను ఆయన మంగళ వారం పరామర్శించారు...అనంతరం స్టీల్ ప్లాంట్ లో ప్రమాద స్థలాన్ని పరిశీలించారు....ఈ పర్యటనలో కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, లు వున్నారు...అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి లోకేష్, ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం అత్యంత వేగంగా స్పందించిందన్నారు. ఘటన జరిగిన కొద్ది సేపటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సమాచారం అందించడంతో పాటు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసి సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి ప్రకటించిన రూ.25 లక్షల ఆర్థిక సాయాన్ని త్వరితగతిన అందించే చర్యలు జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారం సంక్షోభంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వంతో నిరంతర చర్చలు జరిపి కర్మాగారానికి ఊరట కల్పించేలా చర్యలు తీసుకున్నామని మంత్రి గుర్తుచేశారు. కర్మాగార పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి గతంలోనూ, ప్రస్తుతం కూడా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన కారణాలను నిర్ధారించేందుకు నిపుణుల కమిటీ సమగ్ర విచారణ నిర్వహిస్తోందని, కమిటీ నివేదిక వచ్చిన తర్వాతే తుది నిర్ణయాలు, వ్యాఖ్యలు చేయడం సముచితమని చెప్పారు. వాస్తవాలు బయటకు రాకముందే ఊహాగానాలు, అపోహలు సృష్టించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా స్పందిస్తోందని, ప్రజల ప్రాణాలు, భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి తెలిపారు. ప్రతి ఘటనను ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉన్నతస్థాయిలో సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని మరింత బలోపేతం చేసి, గత వైభవాన్ని తిరిగి తీసుకురావడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేష్ అన్నారు. ఇప్పటికే కేంద్రం సహకారంతో భారీ ఆర్థిక ప్యాకేజీ, బకాయిల చెల్లింపులు, కార్యకలాపాల పునర్వ్యవస్థీకరణ వంటి చర్యల ద్వారా కర్మాగారం స్థిరీకరణ దిశగా ముందుకు సాగుతోందని వివరించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు...

ఆర్థిక సహాయం ప్రకటించి చేతులు దులుపుకోవడం మా ఉద్దేశం కాదు.

"కేవలం ఆర్థిక సహాయం ప్రకటించి చేతులు దులుపుకోవడం మా ఉద్దేశం కాదు. బాధిత కుటుంబాలకు దీర్ఘకాలిక భరోసా కల్పించడం, వారి పిల్లల భవిష్యత్తును ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత" అని మంత్రి స్పష్టం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించేందుకు ముగ్గురు సీనియర్ నిపుణులతో కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించిందన్నారు. కమిటీ ప్రమాద స్థలాన్ని పరిశీలించి, కార్మికులతో మాట్లాడి, సాంకేతిక అంశాలను అధ్యయనం చేసి నివేదిక సమర్పిస్తుందని చెప్పారు. నివేదిక ఆధారంగా భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయపడిన కార్మికులను పరామర్శించిన సందర్భంగా, ఒక కార్మికుడు "మమ్మల్ని మాత్రమే కాదు, విశాఖ ఉక్కును కూడా కాపాడండి" అని కోరిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. విశాఖ ఉక్కుపై కార్మికులకు ఉన్న అనుబంధం, భావోద్వేగం తనను కదిలించిందన్నారు. ఉత్తరాంధ్రలో భారీ పెట్టుబడులు, డేటా సెంటర్లు, ఐటీ, తయారీ పరిశ్రమలు వస్తున్న నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు భారీగా నిధులు కేటాయించిందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ, రీ-స్కిల్లింగ్ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తోందని తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి పూర్వ వైభవం తీసుకురావడం, కార్మికుల సంక్షేమాన్ని కాపాడడం, బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ఎన్డీఏ ప్రభుత్వాల బాధ్యతగా భావిస్తున్నామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

## మత్స్యకారుల ఇలవేల్పు గంగమ్మ తల్లి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహణ

### మత్స్యకార నేతలు చీకటి రమేష్, బొడ్డు ఎల్లాజీలకు ఘన సన్మానం.



ఉత్తరాంధ్ర ప్రతినిధి, జూన్ 9 యువతరం న్యూస్ : మత్స్యకారుల ఆరాధ్య దైవం, ఇలవేల్పు అయిన గంగమ్మ తల్లి జాతర మహోత్సవం మంగళవారం విశాఖపట్నంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మెకనైజ్డ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ మత్స్యకార సంఘాలు, యూనియన్లు ఏకతాటిపైకి వచ్చి ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరిపాయి. సముద్రంలో చేపల వేటకు వెళ్లే ముందు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోవడం మత్స్యకారుల సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ ఆనవాయితీని కొనసాగిస్తూ వేలాదిమంది మత్స్యకారులు కుటుంబ సమేతంగా జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడగా, సంప్రదాయ వాద్యాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మత్స్యకారుల సంక్షేమం కోసం విశేషంగా కృషి చేస్తున్న ప్రముఖ మత్స్యకార నాయకులు చీకటి రమేష్ మరియు బొడ్డు ఎల్లాజీలకు ఘన సన్మానం నిర్వహించారు. శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మెకనైజ్డ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సి. అప్పారావు, ప్రధాన కార్యదర్శి సురపతి నరసింహారావు, నాయకులు మైలపల్లి లక్ష్మణరావు తదితరులు మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో మత్స్యకార కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం సంఘాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావుతో పాటు వివిధ మత్స్యకార సంఘాల ప్రతినిధులు, యూనియన్ నాయకులు, పెద్ద సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు. గంగమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక ప్రార్థనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలు మత్స్యకారుల ఐక్యతకు, వారి సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయి.

## రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమి అయ్యాయి చంద్రబాబు వైసిపి ప్రశ్న

### కోడుమూరులో వైయస్ఆర్‌సీపీ రౌండ్ టేబుల్ సమావేశం, నల్ల బెలూన్లతో నిరసన



కోడుమూరు జూన్ 9 యువతరం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేయని హామీలు, ప్రజా సమస్యలపై చర్చించేందుకు కోడుమూరు వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు, మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమం కోడుమూరు జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి మరియు మండల కేంద్రంలో కన్వీనర్ రమేష్ నాయుడు, కోడుమూరు మాజీ ఉపసర్పంచ్ గుజరాతి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ పాల్గొని నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వంపై వైయస్ఆర్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జూన్ 12న భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కోడుమూరులోని కోట్ల సర్కిల్ నుంచి కొత్త బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపడతామని తెలిపారు. ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వైయస్ఆర్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, రైతులు, మహిళలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా వైయస్ఆర్‌సీపీ నిలుస్తుందని, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తూనే ఉంటామని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి, కర్నూలు వైస్ ఎంపీపీ నెహమియా, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, కోడుమూరు నియోజకవర్గం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, వికలాంగుల విభాగమ అధ్యక్షులు మునెప్ప, ఆర్టిఐ విభాగం అధ్యక్షులు జగదీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కర్నూలు మండల కన్వీనర్ మోహన్ బాబు, ఎదురూరు వెంకటేష్, వెంకటేశ్వర్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, జిల్లా వాలంటరీ విభాగం కార్యదర్శి తేనేశ్వర్ రెడ్డి, ప్రసాదు, మాజీ ఎంపిటిసి లింగన్న, మాజీ ఉపసర్పంచ్ మాదాలు, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మహేశ్వర రెడ్డి, కోడుమూరు మండల వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షులు గిరి బాబు, గిడ్డయ్య, ఏకంబరం, కర్నూలు మండలం రైతు విభాగం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా బూత్ కమిటీ నాయకులు రమేష్, కర్నూలు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మద్దూరు దస్తగిరి, కైలాస్, కోడుమూరు సోషల్ మీడియా అధ్యక్షులు మద్దిలేటి, లింగమయ్య, రామరాజ్, రాజగోపాల్, రాముడు, శివ, నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో 50 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన లక్ష్యం

### 56 పాఠశాలల్లో 'అనంత అరణ్య' ప్లాంటేషన్ కార్యక్రమం

### జలధార – జలహారతి పనులు వేగవంతం ద

### చేసి గడువులోగా పూర్తి చేయాలి

### హార్టికల్చర్ విస్తరణతోనే రైతుల ఆదాయం, జిల్లా జీడీపీ పెరుగుతుంది : కలెక్టర్ రాజకుమారి



నంద్యాల ప్రతినిధి జూన్ 9 యువతరం న్యూస్: జిల్లా ఆర్థికాభివృద్ధి, రైతుల ఆదాయాల పెంపు లక్ష్యంగా హార్టికల్చర్ విస్తరణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా జిల్లా జీడీపీని గణనీయంగా పెంచేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కార్యాచరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపీడీఓలు, ఉపాధి హామీ, జలవనరులు తదితర శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో హార్టికల్చర్ విస్తరణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన, అనంత అరణ్య (అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్), జలధార--జలహారతి కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో అమలవుతున్న అనంత అరణ్య కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. హార్ట్‌ఫుల్‌నెస్ ఫౌండేషన్ సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిక చేసిన 56 విద్యాసంస్థల్లో అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, కంపోస్ట్ పిట్స్, సోక్ పిట్స్, సోలార్ ఎనర్జీ వినియోగం వంటి కార్యక్రమాలు చేపట్టి వాటిని నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. జిల్లా ఆర్థికాభివృద్ధిలో హార్టికల్చర్ కీలక పాత్ర పోషిస్తోందని... ప్రస్తుతం 49 వేల హెక్టార్లలో సాగవుతున్న ఉద్యానవన పంటలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం 49 వేల హెక్టార్లలో సాగవుతున్న హార్టికల్చర్ ద్వారా సుమారు రూ.7,500 కోట్ల ఆదాయం లభిస్తుండగా, 2.70 లక్షల హెక్టార్లలో సాగవుతున్న సంప్రదాయ వ్యవసాయం ద్వారా రూ.3,500 కోట్ల ఆదాయం మాత్రమే వస్తోందని వివరించారు. రైతుల ఆదాయాలు, జిల్లా జీడీపీ, తలసరి ఆదాయాన్ని పెంచేందుకు హార్టికల్చర్ విస్తరణపై అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. డోన్, మహానంది వంటి ప్రాంతాల్లో ఉద్యానవన పంటల ద్వారా అధిక ఆదాయాలు వస్తుండగా, వరి సాగుపై అధికంగా ఆధారపడుతున్న కొన్ని మండలాల్లో తలసరి ఆదాయం తక్కువగా ఉందని పేర్కొన్నారు. రైతులను అధిక ఆదాయం వచ్చే పంటల వైపు మళ్లించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఏడాది 5,000 ఎకరాల్లో హార్టికల్చర్ ప్లాంటేషన్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఏ ప్రాంతానికి ఏ పంట అనుకూలమో గుర్తించి రైతులకు అవగాహన కల్పించాలని, లబ్ధిదారుల ఎంపిక, సాగు వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని ఆదేశించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో యువత, మహిళా సంఘాలు, ఆసక్తి కలిగిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పాలు ఆధారిత ఉత్పత్తులు, గోంగూర పికిల్స్, మిల్లెట్ ఉత్పత్తులు, ఆర్గానిక్ సోప్స్, బేకరీ ఉత్పత్తులు తదితర యూనిట్ల స్థాపనకు బ్యాంకు రుణాలు, సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జూలై నెలలోపు కనీసం 50 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో పశుసంవర్ధక రంగం ద్వారా సుమారు రూ.5,000 కోట్ల ఆదాయం లభిస్తోందని, పాల ఉత్పత్తిని పెంచేందుకు పశువులకు నాణ్యమైన మేత, దాణా అందించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం రోజుకు 11 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుండగా, జిల్లాకు 16 లక్షల లీటర్ల ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. జలధార – జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన 2,150 పనులలో 761 పనులు పూర్తయ్యాయని, ఇంకా పూర్తి కాని పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా తక్కువ ప్రగతి నమోదైన మండలాల్లో అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా 'మనం మన బాధ్యత'

### సామాజిక బాధ్యతతో ముందుకొచ్చిన మాజీ సర్పంచ్ రవీందర్



లింగాల, జూన్ 9 (యువతరం న్యూస్): లింగాల మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న "మనం మన బాధ్యత" కార్యక్రమం ద్వారా మృతురాలు చిర్ల తిరుపతమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు 25 కిలోల బియ్యంతో పాటు రూ.5,000 నగదు సహాయాన్ని అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా 3వ వార్డు ఇంచార్జ్ కవిడిదేవి శేఖర్ మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. తిరుపతమ్మ కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం నూరిపోస్తూ, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యుడు నెల్లికుదురు నరేష్, బీజేపీ లింగాల మాజీ మండల అధ్యక్షుడు యాదగిరి సలేశ్వరం, నిరంజన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వేముల రామచందర్, శ్రీనివాస్, శేఖర్, పెబ్బేటి సురేందర్ రావు, శశిధర్, అశోక్, గోవర్ధన్ చారి, సీతారాం, ప్రసాద్ తదితరులు పాల్గొని మృతురాలి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో గ్రామ ప్రజలు ఐక్యంగా నిలిచి బాధిత కుటుంబానికి అండగా ఉండడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.

### పోలీసు శాఖ గౌరవాన్ని మరింత పెంచాలి.

### ఎస్ఐ స్థాయి నుండి సిఐలుగా పదోన్నతి .

### ఎస్ఐ నుండి సిఐలుగా పదోన్నతి పొందిన పోలీసు అధికారులను అభినందించిన ...

### కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్.





కర్నూలు ప్రతినిధి జూన్ 9 యువతరం న్యూస్ : కర్నూలు రేంజ్ పరిధిలో ఇటీవల సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) నుండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా పదోన్నతి పొందిన పోలీసు అధికారులు మంగళ వారం కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పోలీసు అధికారులను డీఐజీ అభినందించారు. పదోన్నతితో మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, చట్టబద్ధంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో మరింత చొరవ చూపాలని తెలిపారు. పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావడంతో పాటు ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. సీఐలుగా పదోన్నతి పొంది డీఐజీ ని కలిసిన వారిలో... ఎ.పి. శ్రీనివాసులు, జీవన్ రెడ్డి , ముత్యాల శ్రీనివాసులు, ధనుంజయ, తిమ్మయ్య, లక్ష్మీనారాయణ, హనుమంతయ్య, లలిత ఉన్నారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారులు కర్నూలు రేంజ్ డీఐజీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్జన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం






కర్నూలు ప్రతినిధి జూన్ 9 యువతరం న్యూస్ : అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా ( ఏ ఎస్ ఐ ) ఆధ్వర్యంలో మంగళవారం కర్నూలు మెడికల్ కాలేజీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజ్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్, ఏఎస్ఐ కర్నూలు శాఖ చైర్మన్, సర్జరీ విభాగాధిపతి మరియు ప్రొఫెసర్ డా. పి. హరిచరణ్ మాట్లాడుతూ, జూన్ 8 నుంచి 15 వరకు "సర్జన్స్ వీక్" వేడుకలను కర్నూలులో ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా కూడా సర్జన్స్ వీక్‌ను ఘనంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సర్జన్స్ వీక్ సందర్భంగా ప్రజల్లో శస్త్రచికిత్సల పట్ల అవగాహన పెంపొందించడం, ఆధునిక వైద్య సాంకేతికతలపై చర్చలు నిర్వహించడం, వైద్య విద్యార్థులు మరియు యువ వైద్యుల కోసం శాస్త్రీయ సమావేశాలు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఆరోగ్య సూచనలు అందించడం వంటి పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో ఏఎస్ఐ కర్నూలు శాఖ చైర్మన్ డా. పి. హరిచరణ్, ఏఎస్ఐ సెంట్రల్ ఈసీ సభ్యులు డా. ఎస్.వి. రామ్మోహన్ రెడ్డి, డా. రామచంద్ర నాయుడు, ప్రొఫెసర్లు డా. కోటి రెడ్డి, డా. మాధవి శ్యామల, డా. జయరాం, సెక్రటరీ డా. బి.జి. రాహుల్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. విజయబాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ విద్యార్థులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్ల తొలగింపుకు అందరూ కృషి చేయాలి. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్తా



కర్నూలు ప్రతినిధి జూన్ 9 యువతరం న్యూస్ : ఎస్.ఐ.ఆర్‌పై పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి సమావేశం త్వరలో జరగనున్న ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణను నాయకులు, కార్యకర్తలు సీరియస్‌గా తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై వార్డు ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, కో క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వార్డుల్లో మీ దృష్టికి వచ్చిన దొంగ ఓట్లను తొలగించేందుకు ఇది సరైన సమయం అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దొంగ ఓట్లను తొలగించేందుకు కృషి చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు ఇందులో తప్పకుండా భాగస్వామ్యం కావాలని మంత్రి సూచించారు. ఎలాంటి సందేహాలున్నా వెంటనే కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.


# ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జయరాజుపై దాడికి యత్నించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

## ఏపీయూడబ్ల్యూజే, ఐజేయూ నాయకుల డిమాండ్



కర్నూలు ప్రతినిధి జూన్ 9 యువతరం న్యూస్ : భూ కబ్జాలపై వరుస కథనాలు రాస్తున్న ఆంధ్రజ్యోతి మంత్రాలయం రిపోర్టర్ జయరాజుపై దాడికి ప్రయత్నించడం అత్యంత ఖండనీయమని జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు. దాడికి యత్నించిన కబ్జాదారులను వెంటనే అరెస్ట్ చేసి, జర్నలిస్టు జయరాజుకు తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్. రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ. కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు ఎన్. వెంకటసుబ్బయ్య, కే. నాగరాజు, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణారెడ్డి, భాష్యం మధుసూదన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కే. శ్రీనివాస్ గౌడ్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి తదితరులు సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. మంత్రాలయం సమీపంలోని తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో బఫర్ జోన్ భూములను ఆక్రమించి వెంచర్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్న అంశంపై జయరాజు ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు. ఈ కథనాల నేపథ్యంలో అధికారులు స్పందించి వంక పోరంబోకు భూమిలో నిర్మించిన ప్రహరీ గోడను తొలగించేందుకు నోటీసులు జారీ చేశారని పేర్కొన్నారు. అధికారులు కూల్చివేత చర్యలకు వెళ్లిన సమయంలో జయరాజుతో పాటు పలువురు జర్నలిస్టులు అక్కడికి చేరుకోగా, ఆక్రమణదారులు ఆయనపై దుర్భాషలాడటమే కాకుండా దాడికి యత్నించారని ఆరోపించారు. అక్రమాలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు పెరగడం ఆందోళనకరమని అన్నారు. జయరాజుపై దాడికి యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, యాంటీ అటాక్ కమిటీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# పలుకుల తల్లికి.. పదాల పల్లకి



సంగీత సాహిత్యాలు సరస్వతీ స్తనద్వయమని అలంకారికుల మాట. కానీ సి.నారాయణరెడ్డికి అవి రెండు కళ్లు. రెండిటిపైనా ఆయనకు అపారమైన ప్రేమ, ఆసక్తి. ఆయన కవిత్వం,సినీ గీతాలను పరిశీలిస్తే ఈ విషయం తెలుస్తుంది. 'కర్పూర వసంతరాయలు', 'నాగార్జున సాగరం'

కావ్యాల సాహితీమూలాలు, ఆధునిక తెలుగు సాహిత్యంలో వాటి స్థానం తెలిసిందే.అద్భుతమైన గాన యోగ్యత కలిగిన కవ్వాలీలను

ముట్టుకుంటే 'సంగీత సాహిత్య' సమాహార శైలి అనుభూతిలోకి వస్తుంది.సినిమాల్లోనూ ఈ కోవలో అనేక గీతాలు రాశారు సినారె. వాటిలో

'స్వాతి కిరణం' (1992) కోసం ఆయన రాసిన 'సంగీత సాహిత్య సమలంకృతే' గీతాన్ని మనసారా స్మరించుకుందాం.

కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన 'స్వాతి కిరణం' సినిమా పూర్తిగా సంగీతం, కళాకారులు, వారి నేపథ్యాలు, మనస్తత్వాలు ఇతివృత్తంగా తెరకెక్కింది. ఈ సినిమా కోసం సినారె మూడు గీతాలను రాశారు. 'శృతి నీవు.. గతి నీవు, ఈ నా కృతి నీవు భారతీ', 'సంగీత సాహిత్య సమలంకృతే', 'ప్రణతి ప్రణతి ప్రణతి.. ప్రణవనాద జగతికి'.. ఈ మూడు పాటలూ వేటికవే మేటి గీతాలు. సంగీత సాహిత్య కేతనాలు. భారతీయ ఆధ్యాత్మిక సంపదకు నిదర్శనాలు.

**పల్లవిజి**

సంగీత సాహిత్య సమలంకృతే
స్వరరాగ పదయోగ సమభూషితే
హే భారతీ.. మనసా స్మరామి
శ్రీ భారతీ.. శిరసా నమామి

**చరణం 1**


వేద వేదాంత వనవాసినీ.. పూర్ణ శశిహాసినీ
నాదనాదాంత పరివేషిణీ.. ఆత్మ సంభాషిణీ ?2
వ్యాసవాల్మీకి వాగ్దాయినీ ?2?
జ్ఞానవల్లీ సముల్లాసినీ%ౕ

**చరణం 2**

బ్రహ్మరసనాగ్ర సంచారిణీ.. భవ్య ఫలకారిణీ
నిత్య చైతన్య నిజరూపిణీ.. సత్య సందీపినీ ?2
సకల సుకళా సమున్మేషిణీ ?2?
సర్వరసభావ సంజీవినీ%సంగీత సాహిత్య సమలంకృతే
స్వరరాగ పదయోగ సమభాషితే

సినారె బహుభాషా కోవిధులు, తెలుగు, ఉర్దూ, ఆంగ్లంతో పాటు సంస్కృత భాషలోనూ పాండిత్యం ఆయన సొంతం. 'స్వాతి కిరణం'లోని సింహభాగం పాటలు సంస్కృత సమాసభరతమై వినిపిస్తాయి. ఈ సినిమా కథావస్తువు గురుశిష్య సంబంధం. గురువు శాస్త్రీయ సంగీతజ్ఞుడు. తన శిష్యుడి అసమాన ప్రతిభను మెచ్చుకుని, ముగ్ధుడు కాకపోగా.. అసూయాపరుడై ఆ చిరంజీవి మరణానికి కారణం అవుతాడు. చివరికి పశ్చాత్తాపం చెందుతాడు. ఇక 'సంగీత సాహిత్య సమలంకృతే' విషయానికి వస్తే గురువు తాళపత్రాల్లో ఉన్న ఒక ప్రాచీన కృతిని స్వరపరుస్తున్న సన్నివేశం కోసం ఈ గీతాన్ని కూర్చగా. దీనిని ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం గానం చేశారు. కె.వి. మహదేవన్ 'ఖరహర ప్రియ' రాగంలో దీనిని స్వరపరిచారు. ఈ గీతాన్ని పరిశీలిస్తే వాగ్దేవి, వాగ్దాయినీ అయిన సరస్వతీ దేవిని స్తుతిస్తూ చెప్పిన స్తోత్రంలాగా కనిపిస్తుంది. భారతీయుల ప్రకారం సరస్వతీ దేవి సంగీత సాహిత్యాలకు అధిదేవత. అందుకే 'సంగీత సాహిత్య సమలంకృతే' అంటూ తన కృతిని ప్రారంభించారు కవి. అటు సంగీత పరంగా, ఇటు సాహిత్య పరంగా సమానమైన వర్ణనలతో ఈ గీతంలోని చరణాలను కూర్చారు. పల్లవి మొదలుకుని ప్రతి చరణంలో అది కనిపిస్తుంది. కథ పరంగా సినిమాలో అనంతరామశర్మ (మమ్ముట్టి) ఒక ప్రాచీన కృతిని స్వరపరచాల్సి వస్తుంది. అందుకే సినారె సంస్కృత పదాలతో ఈ పాటను రాశారు. స్వరరాగ పదయోగ సమభూషిత అయిన వాగ్దేవిని 'హే భారతి మనసా స్మరామి/ శ్రీ భారతి శిరసా నమామి' అంటూ వాగ్దేవిని సంగీతాధిదేవతగా స్తుతిస్తూనే, వెంటనే 'వేద వేదాంత వనవాసినీ' అంటూ సాహిత్య పరంగా కీర్తిస్తారు. వేదాలు.. భారతీయ సాహిత్య సంస్కృతులకు తొలి ఆనవాళ్లు, భారతీయ జీవన మూలాలకు పతాకలు! ఆ తర్వాతి పంక్తుల్లో 'నాద నాదాంత పరివేషిణీ' అంటూ సంగీతాత్మకం చేస్తారు. వేదాంత పదానికి సరితూగేట్టు నాదాంతం అనే ప్రయోగం చేశారు సినారె. 'బ్రహ్మరసనాగ్ర సంచారిణీ భవ్యఫలకారిణీ/ నిత్య చైతన్య నిజరూపిణీ సత్య సందీపినీ' అన్న చరణంలో సరస్వతీ దేవి బ్రహ్మ నాలుకపైన నివసిస్తుందని అన్నదానిని ప్రతీకగా చెబుతారు కవి. భవ్యఫలం అనేది కైవల్య పదం అని కవి భావన. ముగింపులో 'సకల సుకళా సముద్మేషిణీ / సర్వరసభావ సంజీవినీ%ౕ%' అంటూ వాగ్దేవిని సకల కళా సమున్మేషిణిగా వర్ణిస్తారు కవి. ఆహా! చదువుల తల్లికి ఇంతటి గొప్ప కృతి చదివించిన సినారె పుంభావ సరస్వతే అనిపిస్తారు.

# వర్క్ స్పేస్‌లో వర్త్‌ఫుల్‌గా..




కంప్యూటర్, ల్యాపీ లేకుండా ఒక్కరోజు గడవడం అసాధ్యం. ఐటీ జాబ్ చేసే ఉద్యోగి.. డిగ్రీ చదివే విద్యార్థి.. స్టార్టప్ నడిపే యువ ఆంత్రప్రెన్యూర్.. ఎవరైనా కావచ్చు. గంటలు గంటలు వాటిపైనే పని. ఈ క్రమంలో చాలామంది గమనించరు గానీ.. శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. మౌస్ ఎక్కువగా వాడటం వల్ల మణికట్టు దగ్గర నల్లగా కాయ కాసేస్తుంది. మోచేయి గుంజడం.. నడుం నొప్పి.. మెడ లాగడం.. కాళ్ల తిమ్మిర్లు ఇలా పలు రకాల సమస్యలు వస్తుంటాయి. వాటిని గమనించకపోతే, పెద్ద అనారోగ్య సమస్యలకు దారి తీయొచ్చు.అందుకే స్మార్ట్‌గా పని చేయాలి. అందుకే ఈ స్మార్ట్ గ్యాడ్జెట్‌లు. వీటిని వాడితే పని ప్రశాంతంగా సాగిపోతుంది! ప్రయత్నించి చూడండి.

### మోచేతికి మంచి సపోర్ట్

చేయి లాగడం.. భుజం నొప్పి సమస్యలకు ఆర్మ్ రెస్ట్ ప్యాడ్‌ను వాడొచ్చు. ఇది చేతికి, భుజానికి మంచి సపోర్ట్ ఇస్తుంది. దీన్ని టేబుల్, ఆఫీస్ డెస్క్‌కు సులభంగా అమర్చుకోవచ్చు. దీంట్లో ఉండే మెమరీ ఫోమ్ మెత్తగా ఉండి, మన చేతిమీద ఒత్తిడిని తగ్గిస్తుంది. దీంతో మెడ, చేతులు, భుజాల మీద ఎక్కువ స్ట్రెయిన్ పడదు. ఇది వాడేటప్పుడు చాలా సౌకర్యంగా అనిపిస్తుంది. ప్యాడ్‌ను 180 డిగ్రీల్లో ఎటైనా తిప్పుకోవచ్చు. కుడి, ఎడమ చేతులకు అనుకూలంగా దీన్ని మార్చుకోవచ్చు. ఐప్యాడ్‌లపై డ్రాయింగ్స్ వేసేవారికి కూడా చక్కగా ఉపయోగపడుతుంది.


# ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం




దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని అన్నారు విద్యావేత్త కొఠారి. ఆయన చెప్పినట్టు దేశ భవిష్యత్తు బాగుండాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి. కానీ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు కూడా అందడం లేదు. ముఖ్యంగా విద్యార్థినులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుండటం శోచనీయం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో టాయిలెట్స్ కొరత ప్రధానమైనది. ఇటీవల విడుదలైన యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యూడైస్) 2024-2025 నివేదిక కూడా ఇదే విషయాన్ని నొక్కిచెప్పింది. ఈ సమస్య విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, వారి విద్యాభ్యాసంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నది. యూడైస్ నివేదిక ప్రకారం.. తెలంగాణలో మొత్తం 29,421 కో-ఎడ్యుకేషన్ పాఠశాలలున్నాయి. ఇందులో దాదాపు 1,752 పాఠశాలల్లో బాలికలకు టాయిలెట్స్ లేకపోవడం మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. 1,100 పాఠశాలల్లో టాయిలెట్స్ ఉన్నప్పటికీ అవి నిరుపయోగంగా మారాయి. ఈ సమస్య బాలికలకే పరిమితం కాలేదు. బాలురు కూడా ఇదే దుస్థితిని ఎదుర్కొంటున్నారు. సుమారు 4,069 పాఠశాలల్లో బాలురకు టాయిలెట్స్ లేవు. 1,400 పాఠశాలల్లో ఉన్నప్పటికీ నిరుపయోగమే. ప్రభుత్వ పాఠశాలల పట్ల సర్కారు నిర్లక్ష్యాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. టాయిలెట్స్ లేకపోవడంతో చాలా మంది విద్యార్థినులు నీళ్లు తాగేందుకు జంకుతున్నారు. ఆరుబయట టాయిలెట్స్‌కు వెళ్లాల్సి వస్తుందనే భయంతో విద్యార్థినులు నీళ్లు తాగడం మానేస్తున్నారు. దీని వల్ల విద్యార్థినులు డీహైడ్రేషన్, మూత్ర సంబంధిత సమస్యల బారినపడుతున్నారు. ముఖ్యంగా బాలికలు యుక్త వయసులో ఉన్నప్పుడు వ్యక్తిగత పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. సరైన టాయిలెట్స్ లేని కారణంగా వారు పాఠశాలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదు. రుతుస్రావ సమయంలో వారి కష్టాలు వర్ణనాతీతం. చాలామంది పాఠశాలలకు గైర్హాజరవుతున్నారు. ఇది వారి విద్యాభ్యాసానికి పెద్ద అడ్డంకిగా మారుతున్నది.

బాలికల డ్రాపౌట్స్‌కు ఇది కూడా ఒక కారణం. విద్యార్థినులే కాదు, ఉపాధ్యాయినులూ ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు భద్రత, భోజనం, ఆరోగ్యం కల్పించాలి. కానీ, ఇవేవీ రాష్ట్రంలో అమలు కావడం లేదని యూడైస్ నివేదికను చూస్తే అర్థమవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాల పిల్లలే ఎక్కువగా చదువుకుంటారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తే ఈ వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసినట్టే విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకున్న ముఖ్యమంత్రే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలకు బాధ్యత వహించాలి. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తే విద్యారంగం సమస్యలు పరిష్కారమైనట్టేనని భావిస్తున్న ప్రభుత్వ ఆలోచన విధానం మారాలి. విద్యారంగానికి బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించకపోవడమే ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడానికి ప్రధాన కారణం. తాము అధికారంలోకి వస్తే విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చాక 7.57 శాతం నిధులే కేటాయించి పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేసింది. విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకున్న ముఖ్యమంత్రే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలకు బాధ్యత వహించాలి. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తే విద్యారంగం సమస్యలు పరిష్కారమైనట్టేనని భావిస్తున్న ప్రభుత్వ ఆలోచన విధానం మారాలి. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించినప్పుడే విద్యారంగం సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమవుతాయి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల నాయకులతో చర్చలు జరిపినట్టే.. పాఠశాలలు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలతోనూ ప్రభుత్వాలు చర్చలు జరపాలి. అప్పుడే క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు పాలకులకు తెలుస్తాయి. తద్వారా ఆ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. పాఠశాలల్లో టాయిలెట్స్ లేకపోవడం వల్ల విద్యార్థినుల ఆత్మగౌరవానికి భంగం కలుగుతున్నది. పాఠశాలల్లో సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. టాయిలెట్స్ సమస్యను పరిష్కరించకపోతే, అది విద్యావ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడమంటే భవిష్యత్తు తరాల ఆరోగ్యంతో చెలగాటమాడటమే కాదు, విద్యను నిర్లక్ష్యం చేయడమే. పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి. విద్యార్థి సంఘాలతోపాటు విద్యావేత్తలు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

# తుంటికి తక్షణ రక్షణ.. శస్త్రచికిత్సలో అత్యాధునిక పద్ధతులు







**సర్జరీ తర్వాతి రోజే నడిచే వెసులుబాటు**

తుంటి ఎముకలుసాధారణంగా చాలా బలంగా ఉంటాయి. అంటే ఈ తుంటి ఎముకలు అంత సులువుగా దెబ్బతినవు. యుక్త వయసు వారిలో ఏదైనా పెద్ద ప్రమాదాల్లో గాయాలకు గురైనప్పుడు తప్ప తుంటి ఎముకలు విరగడం అన్నది జరగదు. నడుచుకుంటూ ప్రమాదవశాత్తు కింద పడటం, మెట్లు దిగుతూ జారిపడిన సందర్భాల్లో సాధ్యమైనంత వరకు తుంటి విరగదు. కానీ, వయసు పైబడిన వారిలో అంటే 60-70 ఏండ్లు దాటిన వారి పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంటుంది. అలా నడుస్తూ కిందపడినా తుంటి ఎముక విరిగే ప్రమాదం ఉంటుంది. దీనికి కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనం కావడమే పెద్ద వయసులో తుంటి ఎముక దెబ్బతింటే వాళ్లు కూర్చున్న చోటు నుంచి, పడుకున్న చోటు నుంచి పైకి లేవలేరు. నడవ లేరు కూడా! తుంటి ఎముక విరిగిన వారికి సరైన చికిత్స అందించకపోతే వాళ్లు మంచానికే పరిమితమవుతారు. దీనివల్ల శరీరంలో కదలికలు లేకపోవడంతో కొత్త రోగాలు పలకరిస్తాయి. అయితే ఇలాంటి రోగులకు గతంలో చికిత్స చేయాలంటే కూడా వయసు కారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యేవి. వాటిని అధిగమించి చికిత్స అందించేలోపు రోగులు ప్రాణాపాయస్థితిలోకి వెళ్లే పరిస్థితి ఉండేది. కానీ, ఇప్పుడు అలాంటి సమస్యలను అధిగమించేందుకు అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని చెబుతున్నారు ఆర్థో వైద్య నిపుణులు. సర్జరీ జరిగిన మరుసటి రోజే రోగి లేచి స్వతహాగా నడవవచ్చంటున్నారు. తుంటి ఎముక శస్త్ర చికిత్సలో వచ్చిన అత్యాధునిక వైద్య పద్ధతులు ఏమిటి? వాటి వల్ల రోగికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం. యుక్తవయసు వారిలో కంటే 60-70 ఏండ్లు దాటిన వృద్ధుల్లో ఎముకలు చాలా బలహీనంగా ఉంటాయి. దీనికి ప్రధాన కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోతూ ఉంటుంది. ఇలా ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోవడాన్నే వైద్య పరిభాషలో 'ఆస్టియోపొరోసిస్' అంటారు. దీనివల్ల వృద్ధులు నడుస్తూ కిందపడిపోయినా లేక తేలికపాటి గాయాలైనా కూడా వారిలో ఎముకలు విరిగిపోయే ప్రమాదం ఎక్కువ. ముఖ్యంగా వృద్ధులు నడుస్తూ కాలు జారి కింద పడటం, లేదా తట్టు తగిలి పడటం, బాత్రూమ్‌లో జారి పడటం లాంటివి జరిగినప్పుడు వారిలో తుంటి ఎముక విరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

01

### ప్రాణాల మీదికి..

సాధారణంగా తుంటి విరిగిన రోగులు మంచానికే పరిమితమవుతారు. సకాలంలో శస్త్రచికిత్స చేయకపోతే వారు లేచి నడవలేరు, కూర్చోలేరు. దీంతో శరీరంలో కదలికలు లేక, మంచానికే పరిమితమవుతారు. దీనివల్ల బెడ్‌సోర్స్ వచ్చి, రోగి మరింత బలహీనమవుతాడు. శరీరంలో కదలికలు లేకపోవడంతో జీవక్రియలు నిలిచిపోయి గుండె, కాలేయం, ఊపిరితిత్తులు లాంటి ప్రధాన అవయవాల పనితీరు మందగించి రోగి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది.

### అన్నీ కలిసొస్తేనే..

తుంటి ఎముక విరిగినప్పుడు గతంలో జరిపే శస్త్రచికిత్సల్లో ఇంప్లాంట్స్‌ను వేసి ఎముకలను అతికించేవారు. అయితే వయసు కారణంగా రోగి ఎముకలు బలహీనంగా ఉండటం వల్ల తుంటి ఎముక డొల్లగా మారి, ఇంప్లాంట్‌కు వేసిన స్క్రూలు ఊడిపోవడం, ఎముక మళ్లీ విరిగిపోవడం జరిగి శస్త్రచికిత్సలు విఫలమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. అంతే కాకుండా రోగికి శస్త్రచికిత్స చేయాలంటే అందుకు సంబంధించిన కొన్ని ప్రాథమిక వైద్యపరీక్షలు చేయాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా గుండె పరీక్ష, బీపీ, షుగర్, కాలేయం, కిడ్నీ తదితర అవయవాల పనితీరుకు సంబంధించిన పరీక్షలు చేయాల్సి ఉంటుంది. అయితే వృద్ధుల్లో చాలామందికి కొన్ని అనారోగ్య సమస్యలు ఉండటం వల్ల%ౕ% ముందుగా వాటికి చికిత్స చేయాల్సి వచ్చేది. అన్నీ కుదురుకున్న తరువాతే తుంటికి శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చేది. దీంతో పుణ్యకాలం కాస్తా గడిచి.. రోగి ఆరోగ్యం మరింత దెబ్బతినేది. కొన్ని సందర్భాల్లో శస్త్ర చికిత్స చేసేలోపే రోగి మృత్యువాతపడేవాడు. వీటన్నింటినీ అధిగమించడానికి హిప్ ఫ్రాక్చర్ సర్జరీల్లో అత్యాధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి.

### ఆధునిక చికిత్సా పద్ధతులు

తుంటి ఎముక విరిగిన రోగులకు అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. అందులో ముఖ్యంగా 5 విధానాలు ఉన్నాయి. 1. టైమ్ టు థియేటర్ 2. కాంప్రహెన్సివ్ ఆర్థో జరియాట్రిక్ కేర్ 3. అనస్తీషియా అండ్ పెయిన్ మేనేజ్‌మెంట్ 4. అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్ 5. అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్

### టైమ్ టు థియేటర్

తుంటి ఎముక విరిగిన రోగికి నిర్ణీత సమయంలో చికిత్స అందించాలి. అంటే 48 గంటల్లో శస్త్రచికిత్స చేయాలి. ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన ఆధునిక పద్ధతిలో రోగికి వేరే ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, వాటికి చికిత్స అందిస్తూనే మరో పక్క తుంటికి శస్త్రచికిత్స చేస్తారు. ఇలా చేయడం వల్ల రోగికి వైకల్యంతోపాటు ప్రాణాపాయం తగ్గినట్లు పలు అధ్యయనాల్లో వెల్లడైంది. కాంప్రహెన్సివ్ ఆర్థో జరియాట్రిక్ కేర్ : వయసు పైబడిన వారిలో ఏదో ఒక అనారోగ్య సమస్య ఉండటం సర్వసాధారణం. అందుకని ఆధునిక పద్ధతిలో జరియాట్రిషన్ పర్యవేక్షణలో శస్త్రచికిత్సకు ముందు, సర్జరీ సమయంలో, ఆ తరువాత కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వయసురీత్యా ఉన్న అనారోగ్య సమస్యలకు చికిత్స అందించడం జరుగుతుంది. అనస్తీషియా, పెయిన్ మేనేజ్‌మెంట్ : తుంటి విరిగిన రోగులకు తీవ్రమైన నొప్పి ఉంటుంది. రోగులు అటూ, ఇటూ కదల్లేని పరిస్థితి. దీనివల్ల అప్పటికే ఉన్న గుండె సమస్యలు లేదా కిడ్నీ, కాలేయ సమస్యలు వంటివి మరింత తీవ్రమవుతాయి. అందుకని పెయిన్ రిలీవింగ్ పద్ధతులైన ఫేసియా, ఇలియకా బ్లాక్, రీజినల్ బ్లాక్ చికిత్స అందించడం జరుగుతుంది. దీనివల్ల రోగిలో నొప్పిని తగ్గించడంతో పాటు నొప్పి నివారణ కోసం అందించే మందుల డోస్‌ను తగ్గించడం జరుగుతుంది. ఇలా ఔషధాల డోస్ తగ్గించడంతో దుష్ప్రభావాలు కూడా తగ్గుతాయి.

### అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్

తుంటి ఫ్రాక్చరైన రోగి మంచానికే పరిమితమవడం ఒకప్పటి మాట. ఇప్పుడు ఆ అవసరం లేదు. సర్జరీ జరిగిన రెండో రోజు నుంచే రోగి అటూ ఇటూ కదలడం, లేచి నిలబడటం, నడవటం లాంటివి చేయవచ్చు. ఫిజియోథెరపిస్టుల సహకారంతో రోగిని కచ్చితంగా నడిపించడమే ఈ అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్.

### సెకండరీ ప్రివెన్షన్

తుంటి ఆపరేషన్ తరువాత రోగి బాగానే నడుస్తున్నాడు కదా అని నిర్లక్ష్యం చేస్తే రెండో వైపు తుంటి విరిగే అవకాశం ఉంటుంది. ఎందుకంటే వయసు వల్ల వచ్చే ఆస్టియోపొరాసిస్ వల్ల ఎముకలు బలహీనపడతాయి. అందుకని సర్జరీ తరువాత ఆస్టియోపొరాసిస్ చికిత్స తప్పనిసరి. దీని వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి.


### అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్

అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్‌లో రెండు పద్ధతులు ఉన్నాయి. 1.ట్రామాసిమ్ 2. ద్యుయల్ మొబిలిటీ హిప్ రీప్లేస్‌మెంట్

1. ట్రామాసిమ్ పద్ధతి : సాధారణ పద్ధతిలో అయితే సర్జరీ చేసేటప్పుడు బలహీనమైన ఎముకను ఇంప్లాంట్ (రాడ్)తో బిగిస్తారు. అయితే సర్జరీ తరువాత రోగి నడిచేటప్పుడు ఈ ఇంప్లాంట్ కదలికకు గురై చికిత్స విఫలమయ్యే అవకాశాలు ఎక్కువ. అందుకని ట్రామాసిమ్ పద్ధతిలో ఎముకను ఇంప్లాంట్ కదలకుండా గట్టిగా పట్టుకునే విధంగా బోన్ సిమెంట్‌ను ఇంజక్ట్ చేస్తారు. దీని వల్ల ఎముక, ఇంప్లాంట్, సిమెంట్ కలిసి ఒక బలమైన నిర్మాణంగా మారుతుంది. ఫలితంగా శస్త్రచికిత్స జరిగిన రెండో రోజు నుంచే లేచి నడిచే విధంగా రోగి బరువును శస్త్రచికిత్స చేసిన ఎముక మోయగలుగుతుంది.

2. ద్యుయల్ మొబిలిటీ హిప్ రీప్లేస్‌మెంట్ : వృద్ధులు కిందపడి గాయాలైనప్పుడు కొన్ని సందర్భాలలో తుంటి ఎముక పూర్తిగా దెబ్బతింటుంది. అలాంటప్పుడు తుంటి మార్పిడి చేయాల్సి వస్తుంది. అయితే సాధారణంగా తుంటి మార్పిడి చేసినప్పుడు కృత్రిమ కీళ్లు తొలగిపోయే అవకాశం ఉంటుంది. అదే ద్యుయల్ మొబిలిటీ పద్ధతిలో అయితే ఇలా కృత్రిమ కీళ్లు తొలగిపోయే అవకాశాలు చాలా తక్కువ.

# ఆర్ఎస్‌వీ ఇన్‌ఫెక్షన్ అంటే..



పిల్లల పెంపకం మా అన్నయ్య పాపకు తొమ్మిది నెలలు. వారం రోజుల క్రితం బాగా దగ్గు, జలుబు, జ్వరం వచ్చింది. మూడు రోజుల తర్వాత ఎగపోత మొదలైంది. న్యుమోనియా అనుకొని హాస్పిటల్‌కి తీసుకెళ్లాం. వైద్యులు న్యుమోనియా కాదన్నారు. అయిదు రోజులు హాస్పిటల్‌లో ఉన్నాం. ఆర్ఎస్‌వీ ఇన్‌ఫెక్షన్ వల్ల ఇలా అవుతున్నదని చెప్పారు. అసలు ఆర్ఎస్‌వీ అంటే ఏమిటి? దానిని టీకాలతో నివారించలేమా? రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్ (ఆర్ఎస్‌వీ) వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్‌ని 'బ్రాంకియోలైటిస్' అంటారు. ఇది ఏడాదిలోపు చిన్న పిల్లల్లో ఎక్కువగా వస్తుంది. పెద్దలకూ రావొచ్చు. కానీ, సాధారణ జలుబులాగా ఉంటుంది. వయసు ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఒకటి, రెండేళ్ల పిల్లల్లో దాదాపు పది రోజులు ఇన్‌ఫెక్షన్ ఉంటుంది. మూడు నాలుగు రోజుల తర్వాత దీని లక్షణాల తీవ్రత పెరుగుతుంది. దగ్గు, జలుబు, జ్వరంతో ఖంగు ఖంగుమని ఏకధాటిగా దగ్గుతుంటారు. కొంతమంది పిల్లల్లో ఆయాసం వస్తుంది. ఆక్సిజన్ లెవెల్ తగ్గుతుంది. మూడు నాలుగు రోజులు అలా ఉండి తగ్గుతుంది.



# అందాల నభా అందమైన వర్కౌట్ లుక్

తాజాగా ఈమె జిమ్‌లో ఉన్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. వర్కౌట్ డ్రెస్‌లోనే ఉన్న నభా నటేష్ మిర్రర్ సెల్ఫీలు తీసుకుని సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది.వజ్రకాయ అనే కన్నడ సినిమాతో సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నభా నటేష్. తెలుగులో ఈ అమ్మడు సుధీర్ బాబుతో కలిసి నన్ను దోచుకుందువటే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. 2018లో విడుదల అయిన ఆ సినిమాతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. ముఖ్యంగా అందంతోనే కాకుండా నటనతో విమర్శకుల ప్రశంసలు దక్కించుకుని మంచి నటి అని కితాబు పొందింది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ప్రతిభ ఉన్న నటి అంటూ నిరూపించుకున్న నేపథ్యంలో ఈ అమ్మడికి టాలీవుడ్ నుంచి వరుసగా ఆఫర్లు దక్కాయి. తెలుగులో ఈ అమ్మడు మొదటి సినిమాతో పాజిటివ్ టాక్ దక్కించుకుని, ఇస్మార్ట్ శంకర్‌తో కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకుంది. బాడీ లాంగ్వేజ్‌తో పాటు, డైలాగ్ డెలవరీ భలే ఉంది అంటూ అందరితోనూ మెప్పు పొందింది. ఇక టాలీవుడ్‌లో ఈ అమ్మడు వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు అని అంతా భావించారు. అయితే ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత కరోనా వల్ల నభా నటేష్‌కి ఎక్కువ ఆఫర్లు దక్కలేదు. దాంతో మళ్లీ డౌన్ అయ్యింది. ఇప్పుడు కాస్త బిజీగా సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడి రచ్చ కంటిన్యూ చేస్తోంది. రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా వార్తల్లో ఉండే నభా నటేష్ మరోసారి తన అందమైన రూపంతో ఆకట్టుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు ఆహా అనిపించే స్థాయిలో ఈ అమ్మడి యొక్క లుక్ ఉండటంతో టాలీవుడ్‌తో పాటు ఇతర భాషల్లోనూ ఈ అమ్మడి యొక్క ఫోటోలు వీడియోలు వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా ఈమె జిమ్‌లో ఉన్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. వర్కౌట్ డ్రెస్‌లోనే ఉన్న నభా నటేష్ మిర్రర్ సెల్ఫీలు తీసుకుని సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. బిక్క పలుచని ఈ అమ్మడు సెల్ఫీ భలే అందంగా ఉంది. ముఖ్యంగా నడుము అందం చూపిస్తూ ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. జిమ్‌లో ఇంతటి అందం ఉంటే ఇతరులు వర్కౌట్స్ ఎలా చేస్తారంటూ కొందరు సరదాగా కామెంట్స్ చేస్తూ ఉన్నారు. ఇంతటి అందగత్తెకు దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదు, ముందు ముందు అయినా ఈమెకు సినిమాల్లో వరుసగా ఆఫర్లు రావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ ఈమె ప్రస్తుతం సినిమాలు చేస్తూ ఉంది.






# ప్రణయ గోదారి.. రిలీజ్ ఎప్పుడంటే

ఇటీవల కాలంలో డిఫరెంట్ కంటెంట్ ఉన్న లోకల్ కథలకు ఆడియెన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. గ్రామీణ నేపథ్యంలో అద్భుతమైన కథను చూపగలిగితే మొదట్లోనే ఆడియెన్స్ ఎట్రాక్ట్ అవుతుంటారు. ఇక అదే తరహాలో ఆకట్టుకునేందుకు మరో సినిమా రెడీ అవుతోంది. విలేజ్ డ్రామాగా తెరకెక్కుతున్న చిత్రం ప్రణయ గోదారి డిసెంబర్ 13న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాను పిఎల్‌వి క్రియేషన్స్ బ్యానర్‌పై పారమళ్ళ లింగయ్య నిర్మించారు.పిఎల్ విఘ్నేష్ ప్రణయ గోదారి సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ఇటీవల విడుదల చేసిన పోస్టర్ ద్వారా ప్రకటించారు. పోస్టర్‌లో ప్రధాన పాత్రల లుక్స్ ఆకట్టుకునే విధంగా రూపొందించారు. ఈ సినిమాలో టాలీవుడ్ సీనియర్ మోస్ట్ టాలెంటెడ్ నటుడు సాయి కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు.సాయి కుమార్ పాత్రకు సంబంధించిన వేషధారణ, బాడీ లాంగ్వేజ్ నటన సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతున్నాయని అర్థమవుతుంది. ఇప్పటివరకు విడుదలైన ట్రైలర్, పోస్టర్లు సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకున్నాయి. సినిమా నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల జీవితాలను, అక్కడి సవాళ్లను హైలెట్ చేయనున్నట్లు తెలుస్తోంది. మేకర్స్ అందించిన సమాచారం ప్రకారం, సినిమా కథలో భావోద్వేగాలు, సస్పెన్స్, వినోదం అన్నీ సమపాళ్లలో ఉంటాయని చెబుతున్నారు.గతంలో విడుదల చేసిన పాటలు మంచి ప్రజాదరణ పొందాయి, వీటికి మార్కండేయ సంగీతం అందించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 13న విడుదల చేస్తున్న నేపథ్యంలో ప్రమోషన్లు వేగంగా జరుగుతున్నాయి. ముమ్ముందు సినిమాకు మరింత హైప్ తీసుకురావడానికి మేకర్స్ కొత్త కంటెంట్‌ను విడుదల చేయాలని భావిస్తున్నారు. సినిమా ప్రమోషన్లలో ఆర్టిస్టుల పాత్రలపై ప్రత్యేక దృష్టి పెట్టారు.సినిమాటోగ్రాఫర్ ఈదర ప్రసాద్ అందించిన విజువల్స్ ప్రేక్షకులను గ్రామీణ నేపథ్యానికి కట్టిపడేస్తాయట. కొరియోగ్రాఫర్లు కళాధర్, మోహనకృష్ణ, రజిని డ్యాన్స్ సీక్వెన్స్‌లను ప్రత్యేక ఆకర్షణగా మలిచారు. ఎడిటర్ కొడగంటి వీక్షిత వేణు కట్ చేసిన సన్నివేశాలు సినిమాను మరింత చక్కగా ఆవిష్కరిస్తాయని భావిస్తున్నారు. ప్యూర్ పల్లెటూరి నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రం ప్రేక్షకుల హృదయాలను గెలుచుకోవడం ఖాయం అని చిత్రయూనిట్ నమ్మకంగా చెబుతోంది.

# చీరలో సంయుక్త గ్లామర్ ఘాటు



సంయుక్తా తన తాజా గ్లామర్ లుక్ తో సోషల్ మీడియా ప్రపంచాన్ని మరోసారి ఉపేస్తోంది. ఈ ఫోటోల్లో ఆమె ధరించిన పసుపు, పింక్ కలర్ కాంబినేషన్ చీర ఆమె అందాన్ని మరింత హైలెట్ చేస్తూ కనిపిస్తోంది. సంయుక్తా తన తాజా గ్లామర్ లుక్ తో సోషల్ మీడియా ప్రపంచాన్ని మరోసారి ఉపేస్తోంది. ఈ ఫోటోల్లో ఆమె ధరించిన పసుపు, పింక్ కలర్ కాంబినేషన్ చీర ఆమె అందాన్ని మరింత హైలెట్ చేస్తూ కనిపిస్తోంది. చెవిపోగులు, మెడలో పూసలహారం, అలాగే కంచు బ్రాస్‌లెట్ లాంటి ఆభరణాలతో ఆమె లుక్ మరింత ఆకర్షణీయంగా మారింది. సంయుక్తా తన ఈ లుక్ కోసం చాలా శ్రద్ధ తీసుకున్నట్లు కనిపిస్తోంది, ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సంయుక్త ఎలా కనిపించినా అందంగానే ఉంటుందని మరోసారి నిరూపించింది. ఫ్యాషన్ డ్రెస్సులలోనే కాకుండా చీరలో కూడా తన వయ్యారంతో మైమరిపిస్తోంది. ఇక సంయుక్తా కెరీర్ విషయానికి వస్తే, ఆమె తన ఫిల్మ్ ఇండస్ట్రీ ప్రయాణాన్ని మలయాళ చిత్రాల ద్వారా ప్రారంభించి, తెలుగు, తమిళ భాషల్లో కూడా మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో ఈమధ్య ఆమె చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నాయి. ఆమె ప్రస్తుతం స్వయంభు అనే సినిమాలో నటిస్తోంది, నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా వస్తున్న ఈ చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ పీరియాడిక్ ఫిల్మ్ ద్వారా సంయుక్తా తన నటనతో అభిమానులను ఆకట్టుకోబోతుందని పోస్టర్స్ చూస్తే అర్థమవుతోంది. ఇక సంయుక్తా తన ఫోటోషూట్ల ద్వారా అభిమానులతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటోంది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆమె షేర్ చేసిన ఈ ఫోటోలు ఆమెను మరింత దగ్గరగా కలిపేలా చేస్తున్నాయి. ఒకవైపు ఆమె ట్రెండిషనల్ లుక్స్‌తో అభిమానులను ఆకర్షిస్తుంటే, మరోవైపు గ్లామర్ లుక్స్ లో కూడా ఆమె తన ప్రత్యేకతను చూపిస్తుంది. ఇక రాబోయే ప్రాజెక్ట్‌ల విషయానికి వస్తే, సంయుక్తా ప్రముఖ హీరోలతో కలిసి పలు సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఆమె నటిస్తున్న మరో కీలక చిత్రం రామ్, మోహన్ లాల్ సరసన ఒక కీలక పాత్రలో కనిపించబోతోంది. ఈ సినిమా మలయాళంలోనే కాకుండా ఇతర భాషల్లో కూడా విడుదల కానుంది. అదేవిధంగా, శర్వానంద్, బెల్లంకొండ శ్రీనివాస్ నెక్స్ట్ సినిమాలలో కూడా ఆమె మెయిన్ హీరోయిన్ గా అవకాశం అందుకుంది.ా




# స్వాగ్ సాంగ్.. సుకుమార్ సార్ మీరొక మాన్‌స్టర్!

సుకుమార్ దర్శకత్వం ప్రతిభను అలాగే ఆయన గొప్పతనాన్ని స్వాగ్ రూపంలో విడియోలో హైలెట్ చేశారు. టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాకుండా ఇండియా మొత్తంలో కూడా డిఫరెంట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న దర్శకులలో సుకుమార్ టాప్ లిస్టులో ఉంటారు అని చెప్పవచ్చు. ఆయన మొదటి సినిమా నుంచి కూడా ఆడియన్స్ కు ఒక భిన్నమైన తరహాలో మంచి ఎంటర్టైన్మెంట్ అందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు. ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీలో దర్శకులుగా కొత్తగా అడుగులు వేసే ప్రతి ఒక్కరికి కూడా ఆయన ఒక ప్రేరణగా నిలిచారు అని చెప్పవచ్చు. ఆయన రాసుకునే కథ డైలాగ్స్ స్క్రీన్ ప్లే అంతా కూడా చాలా కొత్తగా ఉంటుంది. అలాగే ఎమోషన్స్ కు కూడా చాలా ప్రాధాన్యత ఇస్తారు. వ్యక్తిత్వంలో కూడా ఉన్నతమైన మనిషి. అందుకే ఫ్యాన్స్ లో సుకుమార్ హై రేంజ్ లవ్ ఉంది. ఇక సుకుమార్ పుష్ప రాజ్ క్యారెక్టర్ ని క్రియేట్ చేసి వరల్డ్ వైడ్ గా ఒక డిఫరెంట్ మేనియాను క్రియేట్ చేశారు. ప్రస్తుతం పుష్ప సెకండ్ పార్ట్ ఏ స్థాయిలో సక్సెస్ అవుతుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఆయన ఫ్యాన్స్ కూడా ఈ సక్సెస్ ను చాలా బాగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. రీసెంట్ గా ఒక వీరాభిమాని తన ర్యాప్ సాంగ్ తో సుకుమార్ కు ఫ్యాన్స్ కు మరొక మంచి అనుభూతిని అయితే ఇచ్చారు. సుకుమార్ దర్శకత్వం ప్రతిభను అలాగే ఆయన గొప్పతనాన్ని స్వాగ్ రూపంలో విడియోలో హైలెట్ చేశారు. పుష్ప సినిమాకు సంబంధించిన లొకేషన్స్ మూమెంట్స్ ని కూడా హైలెట్ చేశారు. అలాగే ఆయన కంటెంట్ బలాన్ని హైలైట్ చేస్తూ ఈ సాంగ్ లో మలిచిన విధానం ఎంతగానో ఆకట్టకుంటోంది. అలాగే సుకుమార్ సార్ మీరు ఒక మాన్ స్టర్ అంటూ రాసుకున్న లైన్స్ కూడా చాలా పవర్ఫుల్ గా ఉన్నాయి. ఫాన్స్ లో సుకుమార్ ఏ స్థాయిలో క్రేజ్ సంపాదించుకున్నారో మరోసారి అర్థమవుతుంది. ఇక పుష్ప సినిమా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే ఆరు వందల కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ తో ఊహించని స్థాయిలో రికార్డులు క్రియేట్ చేసింది. తప్పకుండా బాక్స్ ఆఫీస్ వద్ద 1000 కోట్ల మార్క్ ను అందుకుంటుంది అని విడుదలకు ముందే చాలా మంది కామెంట్ చేశారు. ఇక ఇప్పుడు అనుకున్నట్లుగానే ఈ సినిమా ఇండియన్ హిస్టరీలో ఒక సరికొత్త రికార్డు క్రియేట్ చేయడానికి సిద్ధమవుతోంది.




# తమన్నా నిజమైన క్రష్ ఎవరిపై అంటే?

ప్రస్తుతం అతడితో కలిసి ఓ సినిమాలో నటించిన తమన్నా ప్రచార కార్యక్రమంలో ఈ విషయాన్ని వెల్లడించింది. మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా మొదటి క్రష్ ఎవరిపై? ఈ ప్రశ్నకు సమాధానం అంత సులువేమీ కాదు. ఇటీవలి క్రష్ మాత్రం నటుడు విజయ్ వర్మ. కానీ అతడి కంటే ముందే ఒక ప్రముఖ నటుడిపై తమన్నా భాటియాకు క్రష్ ఉంది. ఆ నటుడు మరెవరో కాదు.. జిమ్మీ షేర్గిల్. 'మొహబ్బతీన్'లో జిమ్మీ షెర్గిల్‌ను చూసిన తర్వాత తమన్నా భాటియాకు తనపై క్రష్ ఏర్పడిందట. ప్రస్తుతం అతడితో కలిసి ఓ సినిమాలో నటించిన తమన్నా ప్రచార కార్యక్రమంలో ఈ విషయాన్ని వెల్లడించింది. తమన్నా భాటియా- జిమ్మీ షెర్గిల్- అవినాష్ తివారీ ప్రధాన పాత్రధారులుగా నటించిన సికందర్ కా ముఖద్దర్ ఓటీటీలో స్ట్రీమింగుకి వస్తోంది. తాజా చాటింగ్ సెషన్‌లో ఈ ముగ్గురూ తమ హీస్ట్ థ్రిల్లర్ గురించి ముచ్చటించారు. మొహబ్బతీన్‌లో జిమ్మీని చూశాక తాను ఆకర్షితురాలయ్యానని క్రష్ మూవ్ మెంట్ ఉందని తమన్నా అన్నారు. అయితే సెట్లో మొదటిసారి తనను కలుసుకున్నప్పుడు సీనియర్ నటుడు జిమ్మీని చూసి భయపడ్డానని తెలిపింది. సిద్ధార్థ్ కన్నన్ యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో ఈ విషయాలను తమన్నా ముచ్చటించింది. . పిలుపులు చకచకా! నిజానికి తన కాలేజ్ డేస్‌లో మహిళా ఉపాధ్యాయులు జిమ్మీపై క్రష్ తో ఉన్నారని, దానికి తాను ఆశ్చర్యపోలేదని కూడా తమన్నా వెల్లడించింది. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో జిమ్మీ షెర్గిల్ తో ప్రేమలో పడతారని కూడా తమన్నా అంది. మొహబతీన్ లో చూశాక తాను జిమ్మీని ప్రేమించానని కూడా తమన్నా అంగీకరించింది. అతడు అరుదైన ప్రతిభావంతుడు అని కూడా జిమ్మీని పొగిడేసింది తమన్నా. కెరీర్ లో క్వాంటిటీ కంటంట్ ఉన్న సినిమాల్లో జిమ్మీ నటించారని, అతడు నటించే సినిమాల కోసం తాను చాలా ఎదురు చూసానని తమన్నా అంది. సికందర్ కా ముఖద్దర్‌లో నటించే ముందు తాను ఎప్పుడూ జిమ్మీని కలవలేదని తమన్నా అంది. సెట్లో కలుసుకున్నప్పుడు అతడు పోలీస్ వేషంలో ఉన్నాడు. నాకు హాలో ఎలా చెప్పాలో అర్థం కాలేదు. అయితే జిమ్మీ మాత్రం వెంటనే హాలో చెప్పాడట. సెట్‌లో కలిసిన మొదటి రోజునే తనకు తానుగా జిమ్మీ పరిచయం చేసుకున్నాడని వెల్లడించింది. ఓటీటీ చిత్రం సికందర్ కా ముఖద్దర్ కి నీరజ్ పాండే దర్శకత్వం వహించారు. నవంబర్ 2024లో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. అయితే దీనికి మిశ్రమ స్పందనలు వచ్చినా నీరజ్ ఫ్యాక్టర్ ప్లస్ అయింది.



%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.